Reg. No. 1118

విడిపత్రిక ఒకణా.

పెయింట్లకు సప్లయి డిపార్టుమెంటు ఆమోదించిన
ఆంధ్ర సంస్థ
జ్యోతి పెయింట్ అండ్ వార్నిష్ ఇనడస్ట్రీస
అంజికరై, మద్రాసు.
సెల్లింగు ఏజంట్లు:
జ్యోతి పెయింటు ప్రొడక్ట్సు.
వెంకటాచలమొదలి వీధి, పి. టి., మద్రాసు.
JYOTHI PAINT PRODUCTS

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, MONDAY, 31-7-1944 No 103

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్సు.
ఫ్యాక్టరీ మధురరోడ్డు తిరుచినాపల్లి
కార్యాలయము 129 పెద్దబజారు తిరుచినాపల్లి
చంద్రా క్వాలిటి వజ్రములు
ఉచ్చరణములకు ఉపయోగించినవి
నమ్మకమైన వీరి బాటు
అన్నివూళ్లలో షరాబువ్యాపారులవద్ద దొరకును
మోతి శ్రీరాములు శెట్టి
M.S. కృష్ణమూర్తి శెట్టి
భాగస్వాములు
N. ఆదినారాయణ శెట్టి
N. రంగరాజులు నాయుడు.

"హిందూ-ముస్లిం ఒడంబడిక కుదర్చవలసిన బాధ్యత గాంధిగారే వహించాలి"

పరిష్కారానికి లీగ్ వర్గాల ఆతురత

గాంధిజీవ్రాస్తే జిన్నాగారు కదలకుండా వుండరు

(స్వకీయ విలేఖరి)

లాహోర్, జులై 29: తన ప్రతిపాదన లివి అని ఖండితంగా గాంధీజీ వ్రాసినపుడు జిన్నాగారు కదలకుండా వుండరు. మాప్రయత్నాలు ఫలించినా, ఫలించకపోయినా పరిష్కారానికి రావటానికి మా శాయశక్తులా పాటుబడతాం. అని జిన్నా ఆప్తవర్గంలోవారొకరు నాతో చెప్పారు. కాంగ్రెసువారిపుడు ఎడముఖంగా మాట్లాడుతున్నారుగాని ముఖం ఎదురుగా మాట్లాడటంలేదని ఇంకో ఆయన అన్నాడు. ప్రతిష్టంభన పరిష్కారం కావాలని లీగు చాలా ఆతురతోవుంది అయితే యుక్తమైన వారు, యుక్తమైన విధానకదిపితే అంతా సమరసంగానే పరిష్కారమవుతుందంటున్నారు. 'ఇష్టమైతే పుచ్చుకో-లేకపోతేపోనీ' అన్న వైఖరికి వీరాగ్రహపడుతున్నారు.

'ఇక్కడనుంచి రంగమంతా బొంబయికి మారుతోంది. సమయం ఆగస్టు మధ్యకాలమో' మని కార్యసంఘంనుంచి బయటకొస్తూ ఒక సభ్యుడు నాతో అన్నాడు. గాంధీగారు వుత్తరం వ్రాశారని హర్షధ్వానాలమధ్య సభవారికి విన్నవించారట. పరిస్థితి మారిపోవటంవల్ల సభ్యులంతా చాలా ఖుషీగావున్నారు. పాకిస్తాన్ తీర్మానపు నాలుగు గోడలలోపల పరిష్కారంవుంటే పరిష్కారానికి లీగువారు ఎంతో తోడ్పడగలరట. లేపు సర్వసభ్య సమావేశంలో రాజగోపాలాచారి ప్రతిపాదనలు ఎందువల్ల ఆమోదించదగనివో వివరిస్తారట. అయినా ముందు సంప్రదింపులకు పీటిని ప్రాతిపాదికచేసుకుంటారు. సరసంగావస్తే మేంమాత్రం తీసిపోతామా, అని చాలామంది కార్యసంఘసభ్యులు అంటున్నారు.

జిన్నా బొంబైప్రయాణం

భోపాల్‌లో రెండురోజులువుండి నాట్లోలేదికి జిన్నాగారు బొంబయి చేరుకుంటారు అనున ఆరోగ్యం చాలాబాగుంది. చాలా ఖుషీగావున్నారు.

లీగు సమావేశంలో సి.ఆర్. సూచనలచర్చ

లాహోరు, జులై 29: ముస్లింలీగు అధ్యక్షులు జిన్నాగారి అధ్యక్షతను 11 గంటలకు ముస్లింలీగు కార్యసంఘసమావేశం జరిగింది. రాజగోపాలాచారిగారి ప్రతిపాదనలగూర్చి 2½ గంటలసేపు ప్రస్తావించారు. ప్రస్తుత రాజకీయపరిస్థితులను సి. ఆర్. ప్రతిపాదనలగూర్చి జిన్నాగారు సింహావలోకనం చేశారు. సి. ఆర్. వుత్తర్వుత్తరాల ఏకరువుపెట్టే సభ్యుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. తదుపరి మధ్యాహ్నం 1½ గంటలకు సభవారు భోజనాలకు లేచారు. రేపు జరిగే అ. భా. లీగు సమావేశంలో రాజాజీ సూచనల ఎడతన వైఖరి ఫలానవిధంగా వుంటుందని జిన్నాగారు వివరిస్తారు.

మధ్యాహ్న సమావేశం

భోజనాలయ్యాక మధ్యాహ్నం 3 గంటలకు మళ్లీ కార్యసంఘంవారు సమావేశమై మరోరెండుగంటలు చర్చలు జరిపారు. అందులో ఒకగంట సి. ఆర్. ప్రతిపాదనలకే వినియోగించారట బొంబైలో కలుసుకుందామని మహాత్ముడు వ్రాశాడనీ తాను సరేనన్నాననీ సభ్యులకు చెప్పేపరికి ఆశ్చర్యపోయారు. సభవారుగూడా అందుకు అనుమతి చారట.

తిరిగి సోమవారం 10-30 గంటలకు సమావేశమై పంజాబ్ వ్యవహారాలు చర్చిస్తారు

సింధు పరిస్థితి

కార్యసంఘ సమావేశం ముగిశాక సింధు వ్యవహారాలనుగూర్చి దీర్ఘకాలం అధ్యక్షులతో ప్రధాని హృదయతుల్లా ముచ్చటించారు.

సి. ఆర్. పరిష్కారానికి సభ్యులు అనేక సవరణలు కార్యసంఘసభలో సూచించారు. అధికారత్యాగ ఏమీ బయటకు రాలేదు. అయినా చాలా భాగం ప్రజానిర్ణయం ముస్లింలకుమాత్రంవుండాలని సూచించారు. పాకిస్తాన్ సరిహద్దులు, యుద్ధకాల మంత్రివర్గంలో స్థానాల విభాగం గూర్చి మరికొన్ని సవరణలు వున్నాయి. కొన్ని సవరణలతో క్రిప్సు ప్రతిపాదనలు ఒప్పుకుందామని సర్దార్ బౌరంగజేబు ఖాన్ గారు అంటున్నారట

రష్యా - పోలెండు తగాదా త్వరలో పరిష్కారమవునా?

కర్జన్ సరిహద్దుకు పోలిష్ ప్రధాని అంగీకరించవచ్చునని సూచన

కైరో, జులై 29: పోలిష్ ప్రధాని స్టానిస్లామికొలజిక్ మార్షల్ స్టాలిన్ వద్దనుంచి ఆహ్వాన కోసం టెహరాన్‌లో వేచివున్నాడని లండన్ ఆదివారపు పత్రిక విలేఖరి వ్రాస్తున్నాడు. రష్యా-పోలెండు సరిహద్దు సమస్య విషయమై సోవియెట్ ప్రభుత్వ కోర్కెకు మికొలజిక్ పూర్తిగా ఒప్పుకుంటాడనుకూడా ఇదే విలేఖరి ప్రకటిస్తున్నాడు. రష్యా-పోలెండు లమధ్య కర్జన్ లైను నే తాత్కాలిక సరిహద్దుగా భావించడానికి పోలిష్ ప్రధాని ఒప్పుకుంటాడన్నమాట. స్థిరమైన సరిహద్దును యుద్ధానంతరం ఏర్పాటు చేసుకోవడం మంచిదనికూడా పోలిష్ ప్రధాని సూచిస్తాడట సోవియెట్ సేనలు వార్సానగరాన్ని ఆక్రమించుకోగానే, పోలిషు ప్రభుత్వం అక్కడికి మారుమందని కూడా స్టాలిన్‌కు తెలియజేస్తాడు. వార్సా చేరగానే పోలిషు ప్రభుత్వాన్ని పోలిషు ప్రజల ఆభీష్ట ప్రకారం ఏర్పరుస్తారట.

లండన్‌లోని పోలిష్‌నాయకులు సోవియట్ అనుకూల పోలిషుప్రముఖులకు తమ ప్రభుత్వంలో స్థానం ఇవ్వడానికి ఎక్కువ సముఖులై వున్నారు.

మికొలజిక్ మాస్కోకు వెళ్లుతూ నిన్న (28 వ తేదీన) లండన్ వెళ్లారు. పోలిషు గొట్టాలపాల రాయబారగ్రంథాలతో సంప్రతించారని పోలిషు టెలిగ్రాఫ్ ఏజెన్సీ తెలుపుతున్నది.

రష్యా-వాటికన్ రాజకీయ సంబంధం

రోమ్, జులై 29: రష్యాతో రాజకీయ సంబంధాలను ఏర్పాటు చేసుకునే విషయంలో వాటికన్ (పోప్‌నగరం) ఉద్దేశాలేమిటో స్పష్టంగా తెలియడంలేదుగాని, యుద్ధ ప్రారంభమైన తొలిదశలో రష్యా ఇదే విషయాన్ని గురించి ఒక సూచన చేసిందనీ, ఆ సూచనను వాటికన్ తోసిపేసిందనీ నమ్మకంగా తెలుస్తున్నట్లు రాయిటరు ప్రత్యేక విలేఖరి ప్రకటిస్తున్నాడు

కర్నలు బెక్ ఆత్మహత్య!

లండను, జులై 22: హిట్లరుపై కుట్రలో కర్నల్ జనరల్ బెక్ హోప్‌నెర్, ఓల్‌బ్రిచ్ట్ మైన్యాధిపతులు గలరనీ, వారిలో బెక్ ఆత్మహత్య జేసుకొనెననీ నేడు జర్మనీ వారాంధ్ర ప్రకటించింది.

రోమల్ మరణం

లండన్, జులై 30: జర్మన్ సేనాని మార్షల్ రోమెల్ నార్మాండీ రంగంలో ఫలెయిసీ వద్ద జరిగిన విమానదాడిలో గాయపడి మరణించాడని ఫ్రెంచి రెడ్‌క్రాస్ వర్గంవారు తెలుపుతున్నది. ఇంకా నిర్ధారణ కలేదు.

ముస్లింలీగ్ సమావేశంలో జిన్నాగారిసూచన

శ్రీ రాజగోపాలాచారిగారి సూచనలయెడ లీగ్‌వైఖరి స్పష్టీకరణ

"హిందువులూ, ముస్లింలూ ఏకమైతేగాని బ్రిటన్‌నుండి అధికారాన్ని లాగలేము"

(స్వకీయవిలేఖరి)

"లాహోరు, జులై 29: బట్టబయలు గాంధిగారు తమ స్వంత బాధ్యతిపైన పాకిస్తాను సూత్రమునకు అంగీకరించుట మంచి అభివృద్ధి సూచకమే" అని జిన్నాగారు నేడు అ. భా. ముస్లిములీగు రెండు రోజుల సమావేశము ప్రారంభోపన్యాసమునందు తెలిపిరి. జిన్నాగారు యింకను యిట్లు నుడివిరి.

"గాంధిగారు విడుదలయినప్పటినుండి ప్రకటనలు వినుర్కలు వరదగ కప్పించుచున్నారు. వీలయినంతవరకు వాటన్నింటిని అతిశ్రద్ధగ చూచుచున్నాను. ముఖ్యంగా రాజగోపాలాచారిగారు "హిందూ ముస్లిము ఒడంబడికకై తన ప్రణాళిక" అన్న దాన్ని గమనించితిని. దాని గూర్చియే యిపుడు చెప్పదలచితిని. గతం మరచిపోయి ఏదో ఒక దగ్గర ప్రారంభిద్దాం. గాంధిగారు జెయిలులో నుండి 1943 మే 4 వ తేదీన నాకు వ్రాసిన లేఖ 18-5-44 వ తేదీన విడుదలయింది. దాను పత్రికదాన్ని ప్రకటింపకోరినందునను, ఆ లేఖ ప్రజల కందరికి తెలియవలసింది కనుకను అది గాంధిగారి ఉత్తరువుల ప్రకారము విడుదల చేయబడిందట. (ఆ లేఖను పూర్తిగ జిన్నాగారు ఉపన్యాసంలో ఉదహరించిరి) ఆ లేఖయొక్క సంగ్రహం నాకు ప్రభుత్వంవారు అపుడే తెలిపియుండి. నేను గాంధి వద్దకుండి నా విన్నపానికి జబాబుగ కోరిన లేఖ అటువంటిది కాదని అపుడే చెప్పియుంటిని. నా విన్నపం 1943 ఏప్రిలు ముస్లిము లీగు అధ్యక్షోపన్యాసము నందుగలదు. గాంధి వద్దనుండి నేను లేఖను ఆహ్వానించినపుడు పెద్దమరతు ఒకటి ఉందని గాంధిగారికి తెలుసునని యిపుడు ఆలేఖవలన స్పష్టమయినది. (గాంధి మనసు మార్చుకోవాలన్నది ఆమరతు) కాని కాంగ్రెసుపత్రికలన్నియు అనిమషం మరచి తమ శక్తి యుక్తులన్నిని ఉపయోగించినా ఉపన్యాసానికి పెడర్థాలు తీసి నేనే మాటతప్పితిన్నట్లు విమర్శించినవి. ఆమరతు యింకను గలదు. ఆలేఖ యిప్పటికి నాకందజేయబడలేదు గాంధిగారు ఆగాఖాను పాలసునుండి వైస్రాయిగారికి ఉత్తర ప్రత్యుత్తరాలు నడుపుచును, విడుదలయి నాక అనేకమందిని ఆనుదినం చూస్తు వైస్రాయితోనుయితరులతోను వ్రాతకోతలు జరుపుచు తీరుబడి లేకుండావుండి తాను తొలుత నాకు వ్రాసినలేఖయొక్క కాపీయేనా పంపాలని వారికి తోచలేదు.

ఇంక రెండో రంగానికి వద్దాం. ముస్లిం లీగును నిర్బలపరచేసిదాని ప్రస్తక్తిలేకుండా లినిలితుగో ప్రభువుతో సంపర్క మేర్పరచుకొన విఫలుడయిన పిదప గాంధి "తన ప్రియమిత్రుడను", వావెలుప్రభువితోతాను బ్రిటిషువారి మిత్రుడనేనను బ్రిటిషు సామ్రాజ్యపు అనుంగు బిడ్డనియు విసుగు విరామం లేకుండా ఉద్ఘోషించుచు పెలాలుదర్శనము కోరెను; తన కార్యవర్గ సభ్యులను జెయిలులో చూడగోరెను, లేదా వారిని విడుదలచేయమని "బంధవిముక్తి చెందిన" తాను విన్నవించుకొనెను. "విదు

2 వ పేజీ చూడుము

ఆగస్టు 8 వ తేదీన?

లాహోర్, జూలై 29: గాంధి - జిన్నా సమావేశం బొంబాయిలో ఆగస్టు 8 వ తేదీన జరుగుతుందని తెలుస్తున్నది. (యు. ప్రె.)

సప్రూ-గాంధి సమావేశము

వార్ధా, జులై 29: ఆగస్టు 8 తేదీన యిచ్చటికి విచ్చేయుచున్న గాంధిమహాత్ముని కలిసికొనటకై సర్ తేజబహద్దూర్ సప్రూగారు ఆగస్టు 8 తేదీన యిచ్చటికి వచ్చెదరని తెలియుచున్నది. (అ. ప్రె.)



భారతీయులందరి స్వాతంత్ర్యం కొరకూ నేను పని చేస్తున్నాను

రావల్పిండి సభలో జిన్నాగారి ప్రకటన

రావల్పిండి, జులై 28: "హిందువులు, ముస్లింల మధ్య నేగాక, సిక్కులు, నిమ్నజాతులు మున్నగు ఇతర వర్గాలతోగూడా పరిష్కారానికి రావటానికి నాకన్న హెచ్చు ఎవడూ కోరటంలేదు. అని జిన్నాగారు ఇక్కడ మునిసిపల్ గార్డెన్సులో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు. 40 నిమిషములసేపు మాట్లాడారు. చాలామంది హిందువులు, సిక్కులు సభకు వచ్చారు.

జిన్నాగారు తమ ఉపన్యాసంలో ఇట్లా చెప్పారు:- భారతాంబగన ఆకాశేఖలు గోచరిస్తున్నయి. పాకిస్తాన్ అనుకున్నదాని కంటె త్వరలో వచ్చేట్లుంది. ఒక్కపది కోట్ల ముస్లింల స్వేచ్ఛకోసమే నేను కంకణం కట్టుకోలేదు మిగత 30 కోట్ల భారతీయుల స్వాతంత్ర్యంకోసంగూడా పనిచేస్తున్నాను. మిగతావారికికూడా స్వతంత్రం లభిస్తేనే గాని మాకు పాకిస్తాన్ గాని ముస్లిం ఇండియాకు స్వతంత్రంగాని ఆక్కర్లేదు. ఈ సభకు హిందువులు, సిక్కులు అధికసంఖ్యాకులు రావటం సంతోషం. మీ మీ ద్వేషాలను వదలిపెట్టండి కొన్ని హిందూపత్రికలు మరీ విషాన్ని గ్రక్కుతూ, నన్ను అపయశస్సు పాలుచెయ్యటానికి గట్టిగా పూనుకున్నవి వాటికి లోనుకాక, మీ దుర్దశన్న సమస్యలను నిష్పాక్షికంగానూ ఓర్పుతోనూ ఆలోకించమని నా విన్నపం.

బ్రిటిషు ప్రభుత్వాన్ని, హిందువులను గూడా పాకిస్తాన్‌కు వప్పిస్తాను. అది నిస్సందేహం. ఇప్పటికే వాళ్ల అభిప్రాయాల్లో కొంతమార్పుకనిపిస్తోంది. ముస్లింలు ఏంచేసినా చాలా జాగ్రత్తగా చెయ్యాలి. మనమంతా ఏకీభావంతో మెలగాలి.

ఖాన్సాహెబుల వందనం గైకొనవలసిందే తీరకలేనందున వాళ్లు ప్రతికూల ప్రదర్శనం చెయ్య ప్రయత్నించారని జిన్నాగారు మొదట చెప్పారు.

టర్కీ యుద్ధంలో దిగుతుందా?

ఫాన్‌పాపెన్ అంకారా ప్రయాణం

లండన్, జులై 29: త్వరలో టర్కీ మిత్రరాజ్యాల పక్షాన యుద్ధంలో దిగుతుందని తెలుస్తున్నది. ఈ విషయమై తక్షణమే కాకపోయినప్పటికీ అచిర కాలంలోనే ఒక ప్రకటన వెలువడవచ్చునని లండన్ రాజకీయవర్గాల వారనుకుంటున్నారు.

టర్కీలోని జర్మన్ రాయబారి ఫాన్‌పాపెన్ టర్కిష్ ప్రధాని సారాజోగ్లూతో సంప్రదించడానికి అంకారాకు బయలుదేరాడని జర్మన్ న్యూస్ ఏజెన్సీ ప్రకటిస్తున్నది. టర్కీ తాట స్థిరంగానే వుండేటట్లు చేయడానికి ఫాన్‌పాపెన్ విశ్వప్రయత్నం చేస్తున్నాడట.

నాటక ప్రదర్శనం

కామన్సు చర్చపై సి. ఆర్. అభిప్రాయం

మదరాసు, జులై 29: కామన్సు చర్చ గూర్చి ఆసోసియేటెడ్ ప్రెస్ ప్రతినిధి ప్రశ్నింపగా సి. రాజగోపాలాచారిగారి క్రింది అభిప్రాయం తెలిపిరి:- నేటికినం ఉదయం వచ్చినవార్తలను బట్టి చూడ కామన్సుసభలో ఇండియాగూర్చి జరిగిన చర్చ చక్కగ సాగింపబడిన నాటకప్రదర్శనం వలె నున్నట్లు నాకు తోచినది. సద్భావంగల ప్రతివారికి ఈ చర్చ తీవ్రమగు ఆశాభంగం కలుగజేసినది"

గాంధి - జిన్నా లేఖలు

ఆగస్టు మధ్యలో సంప్రతింపుల కవకాశం

గాంధిజీ లేక

పంచగని, జూలై 17:

ప్రియసోదరా,

మాతృభాషనే వుపయోగించమని మిమ్ము బలవంతపెట్టిన రోజులున్నవి. నేను జెయిలులో వుండగా మీరొక లేఖ వ్రాసితినేగాని విడుదలైన తరువాత ఇంతవరకూ మీకు వ్రాయలేదు. మీకు జాబు వ్రాయవలసిందిగా నా ఆత్మ నన్ను ప్రేరేపించుచున్నది. మీకు వీలుగా నున్నపుడు మనము కలుసుకొన వలయును. ఈలోపున నేను ఇస్లాంకుగాని, భారత ముస్లింలకుగాని విరోధినిగానని విశ్వసింపవలసిందిగా మిమ్ములను కోరుచున్నాను. నేనందరి మిత్రుడను ప్రపంచ సేవకుడను.

మీ సోదరుడు,

గాంధి.

జిన్నాగారి జవాబు

శ్రీనగర్‌లోవుండగా ఈ నెల 22 వ తేదీన ఈ జాబు తనకు చేరినదనీ 24 వ తేదీన తాను సమాధానము పంపితినని జిన్నాగారు చెప్పిరి.

జిన్నాగారి జవాబు ఈరీతిగానున్నది.

"ప్రియమైన గాంధిగారు:—జులై 17 వ తేదీన వ్రాసిన లేఖ అందినది. ఆగస్టు మధ్యలో నేను బొంబయి చేరగలనని ఆశించుచున్నాను. మా ఇంటివద్ద మిమ్ములను చూడ సంతసింతును. మీరు ఆరోగ్యమును పొందుచున్నారని పత్రికలలో చూచి సంతోషించితిని. త్వరలో సంపూర్ణారోగ్యమును పొందుదురని ఆశించుచున్నాను.

విశ్వాసనీయుడు,

"యం. ఏ. జిన్నా"

బ్రెస్ట్ ద్వీపకల్పంపైకి అమెరికన్ పురోగమనం

జిన్నాగారికి సంపూర్ణాధికారం

లాహోరు, జూలై 30: మహాత్మాగాంధితో రాయబారాలు జరపడానికి ముస్లింలీగ్ వర్కింగ్ కమిటీ సభ్యులు జనాభ్ జిన్నాగారికి సంపూర్ణాధికారాన్ని ఇస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

దక్షిణాఫ్రికాలో భారతీయుల సమస్య

మార్షల్ స్మట్స్ సమాలోచనలు

దర్బన్, జూలై 29: దక్షిణాఫ్రికాలో భారతీయుల సమస్యనుగురించి దక్షిణాఫ్రికా ప్రధాని మార్షల్ స్మట్స్ కార్మిక అధినివేశపక్షాల ప్రతినిధులతో ఈరోజు క్షుణ్ణంగా చర్చించాడు. ఇవి ప్రధానమైన సమాలోచనలట. ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలుసుకోడానికి మాత్రమే ఈ సమాలోచనలు జరిగినవి కాబట్టి, ఏవిధమైన నిర్ణయాలు చేసుకోలేదట.

పార్లమెంటులోని సెటాల్ సభ్యులు, యునైటెడ్ పార్టీ కాన్సలర్లుకూడా సమావేశమైనారు. దేశీయశాఖమంత్రి క్లార్క్‌సన్ చర్చలన్నిటిలో పాలొన్నాడు.

సోమవారంనాడు మార్షల్ స్మట్స్ డర్బాన్ మునిసిపల్ కౌన్సిల్ ప్రతినిధులను, సెటాల్ ఇండియన్ కాంగ్రెస్ ప్రతినిధులను కలుసుకుంటాడు.

లండను, జులై 29: అమెరికన్ కవచదళాలు గత నాల్గురోజుల విజృంభణ ఫలితంగా నార్మాండీ యుద్ధాన్ని ఫ్రాన్సు యుద్ధంగా మార్చివేసినదని 'సుప్రీమో' కార్యాలయం నుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు.

అమెరికన్ సేనలలో నాల్గు అగ్రభాగాలు బ్రెస్టు ద్వీపకల్పం పైకి [illegible] లా లమాదిరిగా చొచ్చుకుపోతున్నవని తాజా వార్తలు తెలుపుతున్నవి. జర్మన్ ప్రతిఘటన ఈ దళాల పురోగమనాన్ని అరికట్టి లేకపోతున్నది. బ్రెస్ట్ ద్వీపకల్పానికి మొదటిలో వున్న అవ్రాంచెస్ పట్టణానికి ఇప్పుడు మిత్రసేనలు 17 మైళ్ల దూరంలో వున్నవి. అమెరికన్ సేనాని జనరల్ ఓమార్ బ్రాడ్లీ సేనలు మంగళవారం మొదలు ఇప్పటివరకు యుద్ధరేఖలో 19 మైళ్లకు పైగా ముందుకు చేర్చినవి. కాంటాన్సెస్ కు తూర్పుగా మొత్తంమీద మిత్రసేనలకు అద్భుతమైన పురోగమనమే చేకూరింది. మిత్రసేనల కత్తెరబోనులో చిక్కుబడిన 70,000 మంది జర్మన్ సైనికులలో అధిక భాగాన్ని మార్షల్ రోమెల్ ప్రమాదం నుంచి తప్పించగలిగాడు.

అమెరికన్ పురోగమన ధాటికి తట్టుకోలేక జర్మనులు తిరోగమనం సాగిస్తున్నారు. బ్రెహాల్ దిశగా పోతున్న అమెరికన్ దళం కాంటాన్సెస్‌కు దక్షిణంగా మూడున్నర మైళ్లలోవున్న హిరెయోవిలీ గ్రామాన్ని పట్టుకున్నది.

తీవ్రజర్మన్ ప్రతిఘటననుఎదుర్కొంటూ నార్మాండీరంగ పశ్చిమ భాగంలో మిత్రపురోగమనం సాగుతున్నదని 'సుప్రీమ్' కార్యాలయంలో ప్రకటన. కాంటాన్సెస్ పట్టణాన్ని పట్టుకున్న అమెరికన్ సేనల అగ్రదళాలు పట్టణాన్ని దాటి 8 మైళ్లవరకు పురోగమించినవి.

కాంటాన్సెస్ నుంచి పురోగమిస్తున్న మిత్రసేనలు పెర్సీని సమీపిస్తున్నవి. వైర్‌కు తూర్పుగానూ, సెయింట్‌లోకు దక్షిణంగానూ వున్న జర్మనుసేనలుఒక్కసారిగా చాలామైళ్లు తిరోగమించవచ్చు. బ్రిటిషు కెనడియన్ రంగంలో మామూలు గస్తీ చర్యలు మాత్రం జరుగుతున్నవి. మరొకసారి బలాబలాలను పరీక్షించుకోడానికి పునర్నిర్మాణం సాగిస్తున్నారు. కాంటాన్సెస్‌లో శత్రుశేషం లేదు. తూర్పుగా రెండుమైళ్లలోవున్న ఒకకొండ ఏకగ్రీవంగానైనా పతనం చెందవచ్చును.

కాంటాన్సెస్‌కు దక్షిణంగా ఆరుమైళ్ల లోవున్న బ్రెహాల్‌ను అమెరికన్లు చేరారు. సెయింట్ లోకు తూర్పుగా మూడుమైళ్లు పురోగమించి కాంటీ సర్ వైర్ తోరిగ్నే పట్టణాలకు చేరారు. టెస్సీ సర్ వైర్‌వద్ద పెద్దటాంకు యుద్ధం జరుగుతున్నది. వైర్‌నదివద్ద అమెరికనులను అరికట్టడానికి జర్మనులు మరొక పాంథర్ దళాన్ని కేన్‌రంగం నుంచి తెచ్చారు.

ముస్లింలీగ్ కోరిక

"భూగోళానుసారముగా ఒకటి కొకటి అనుకొనియున్న ప్రాంతములను తిరుగోడి, అవసరమైన సరిహద్దుమార్పులనుచేసి, భారతదేశములోని ప్రాచ్య, పాశ్చాత్య భాగములందువలె ముస్లిము ప్రజాబాహుళ్యముగల ప్రాంతములను ప్రత్యేక స్వతంత్ర రాష్ట్రములుగా చేసి వాటిని సర్వాధికార సంయుతములుగా చేయవలెనన్నది ముఖ్యసిద్ధాంతముతో తప్పయే రాజ్యాంగ ప్రణాళిక గాని, ఈ దేశములో కార్యరూపమున పెట్టుటకు గాని, ముస్లిములు అంగీకరించుటకు గాని వీలులేదు."

ముస్లిములీగు లాహోరులో [1940] ఆమోదించిన తీర్మానము

కాంగ్రెస్ తీర్మానం

"కాంగ్రెసు భారతదేశస్వాతంత్ర్యమునకును, భారతదేశ ఐక్యతకును గట్టిగా ముడిపడిపోయియున్నది. ఆ ఐక్యతలో ఏమాత్రము భంగము కలిగినను, ముఖ్యముగా ప్రజాహృదయములు నిత్యోన్నతసమాఖ్యల సూత్రముల దృష్టితో తప్పనిసరిగా సమాలోచన చేయుచున్నప్పుడు ఆధునిక ప్రపంచములో, తత్సంబంధము కలవారందరికిని బహుప్రమాదకరముగాను, కలతలైనవనుతలపోయరానంత బాధాకరముగాను పరిణమించును. కాని, వారివారి యిష్టములపై వ్యతిరేకముగా, ఒక భారతీయయూనియనులోనే ఉండిపోవలెనని ఏప్రాంతీయ ప్రజలనుగాని నిర్బంధించరీతిలో ఈ కమిటీ యేలాటి యోచనను చేయజాలదు. ప్రతిప్రాంతీయవిభాగమున్ను యూనియనులో సాధ్యమైనంత సంపూర్ణాధికారము కలిగియుండవలెను."

రాజాజీ ప్రణాళిక

"ముస్లిము ప్రజాసంఖ్య అత్యధికముగా నున్న భారతదేశప్రాచ్య, పాశ్చాత్య భాగములందలి ఒకటేకాకటి కలసియున్న జిల్లాల సరిహద్దులను నిర్ణయించుటకుగాను యుద్ధానంతరము ఒకసంఘము నియమింపబడును. ఈరీతిగా సరిహద్దునిర్ణయము గావింపబడిన ప్రాంతములలో ఆప్రాంతీయ ప్రజలందరిసమ్మతులను వయోజనాంగీకార పద్ధతిలో తీసికొనిగాని, లేదా అట్టి మరియొక అధికారముతో ప్రజాసమ్మతి తీసికొనిగాని హిందూస్థానమునుండి విడిపోవు విషయము అస్వదు నిర్ణయింపబడును. హిందూస్థానమునుంచి ప్రత్యేకమయిన ఒక సంపూర్ణ స్వతంత్ర రాజ్యమును నిర్మించుటకై అధికసంఖ్యాకులు నిర్ణయించునెడల సరిహద్దులలోని జిల్లాలవారు అటు అవతల రాజ్యముతోనో ఇటు ఇవతల రాజ్యముతోనో తెలుపు యిచ్ఛానుసారముగా చేయుటకు గల హక్కులకు భంగము లేకుండ, ఆనిర్ణయము వెంటనే అమలుజరుపబడును"

క్రిప్సు ప్రతిపాదనలు

కొత్తగా ఏర్పడు ఇండియన్ యూనియన్‌లో చేరుటకు బ్రిటిషు ఇండియాలోని ఏ రాష్ట్రముగాని అంగీకరించని పక్షమున యూనియన్ వెలుపలనే వుండిపోవుటకును, ప్రస్తుత ప్రతిపత్తినే వుంచుకొనుటకును హక్కుగలదు. దరిమిలాను ఇండియను యూనియన్‌లో చేరుటకు నిశ్చయించుకొనిన అట్లుచేరుటకు కట్టి అటంకములు గానీ వుండవు.

ఇండియన్ యూనియన్‌లో చేరని రాష్ట్రములలో ఇండియన్ యూనియన్‌తో చెసుకొన్నట్లే కొత్త రాజ్యాంగం గురించి ప్రత్యేక పొందంబడిక చేసుకోడానికి బ్రిటిషు ప్రభుత్వము సిద్ధముగ నున్నది.

తోనో తెలు యిచ్ఛానుసారముగా చేయుటకు గల హక్కులకు భంగము లేకుండ, ఆనిర్ణయము వెంటనే అమలుజరుపబడును"

హెూమ్యో పతిక్
మందులు
భారత్ హెూమ్యోఫార్మశీ
పోస్టు బాక్సు - 88. లక్నో.
ఆంధ్రశిష్టులకు ఏజంట్లు:
Dr. E. Ramagopala Rao,
సిటీ హోమియోస్టోర్సు,
గుడివాడ (కృష్ణాజిల్లా)

కూరగాయ విత్తనములు
ఆగస్టు మాసములో వేయడానికి
ఇంగ్లీషు మరియు ఇండియన్ కూరగాయ విత్తనములు
పూలవిత్తనములు 20 ప్యాకెట్లు రు. 4-0-0.
ది రాయల్ సీడ్ కంపెనీ, అలసూరు, బెంగుళూరు.

నోటిఫికేషను

కర్నూలు జిల్లాబోర్డు యెలిమెంటరీ స్కూళ్లలో ఉపాధ్యాయినులు గా పనిచేయుటకు, బ్రాహ్మణ, బ్రాహ్మణేతర కులస్థులలో, హయ్యర్ గ్రేడు ట్రెయినింగ అయిన ఉపాధ్యాయినుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థినులు, తమ అర్హతలు, ట్రెయినింగు అయిన తేదీ మొదలైన వివరములు తెలుపుచు దరఖాస్తులు దిగువ సంతకముచేసినవారికి 10-8-44 లోగా అందునట్లు పంపవలయును.

ప్రెసిడెంటు,
జిల్లాబోర్డు, కర్నూలు.

నోటీసు

ఇండియన్ పార్టనరుషిప్పు ఆకు S_72 నిడదవోలులో "యిస్లామియా రైస్‌మిల్లు కంట్రాక్టర్సు" క్రొత్త వెంకటరత్నం అండ్ జయవరపు వెంకట్రామయ్య" అను పేరుతో వ్యవహరింపబడుచున్న రిజిష్టర్డుభాగం, భాగస్వాముల యిష్టం పైన ది 1-6-1944 వ తేదిని విడిపోయినది సదరుభాగం తాలూకు అప్పు, ఆస్తులు జయవరపు వెంకట్రామయ్యగారికి వదలివేయబడినవి. సదరు భాగంతో నాకు యెట్టి సంబంధమున్న లేదు.

నిడదవోలు 27-7-'44. } యిట్లు క్రొత్త వెంకటరత్నం.

ప్రకటన

నా స్వార్జితముగా సంపాదించి కొన్న కారణములవల్ల కమ్మకులస్తులకును వుండవల్లి వెంకటనర్సమ్మ పేర బెజవాడ అమలాపురం గ్రామంలోని ఇండ్ల క్రయమును పొందియున్నాను ఇప్పుడు ఆ పెద్దమ్మ సాంగత్యము దుస్సలహావల్ల నావద్ద నుండి వెళ్లిపోయి ఈ ఆస్తిని నాకు యివ్వకుండా అన్యాక్రాంతము చేయవలెననదు నుద్దేశ్యముతో యున్నట్టు తెలియుచున్నది. ఈ ఆస్తి నాది అయినట్టు కొన్ని నిదర్శనములు ఆమె ఇచ్చియున్నది. కాబట్టి ఈ ఆస్తిని ఎవరు తాకట్టు విక్రయం మొదలగు అన్యాక్రాంతములు చేయించుచున్న నష్టపోదురనియు ఈ ఆస్తియందు హక్కు నాదే గాని వెంకటనర్సమ్మది కాదనియు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వీర్ని సూర్యనారాయణ,
బెజవాడ.

బోదవ్యాధికి

ఇంతవరకు సరియైన మందిరికలేనందున రోగులు నిరాశులై యున్నారు. తత్ఫలమున బాధపడి, కడుర్చు నొక నూతనవైద్యమునే ఈవ్యాధిని పూర్తిగా కుదుర్చగలుగుచున్నాము. ఇంతవరకు 5 సం॥లలోపు కేసులువాపు మిగులకుండ కుదుర్చబడినవి.

ఖండవల్లి రాజారావు,
శ్రీ రమణవైద్యాలయము,
వేణుగోపాలస్వామిపేఠ, నిడదవోలు.

నెరసిన వెంట్రుకలు
పోగొట్టుడు.
వెంట్రుకల రంగుతో కాదు. మా ఆయుర్వేదిక్ "కేశరంజినీ" (హెన్నాడ్) నూనె రేగ్గి వెంట్రుకలను శాశ్వతము నలుపుగా మార్చును. నమ్మదగినదో కాదో రెండింతలు బరీదు పాపసుకు గ్యారంటీ. కొద్దిగా నెరసిన పెట్టె రు. 2/- పాత్రుగా నెరసిన రు. 3/-లు. రలంతా నెరసిన రు. 4/-.
ఆర్డరు లుండ్గీషులో వ్రాయుడు.
SANJIWANI AUSHDHALAYA,
No. 44, P. O. Warisaliganj (GAYA)

హెచ్చరిక
మాయొక్క మందులను, గ్రంథములను పేటెంటు మందులను విరివిగా కొనువారికి తగు అవ్వవైజ్ మెంటు పెట్టెరియాలతో కూడా పత్రము గూడ పంపబడును. మరియు ఆయా అర్డర్లు పుట్టి తగు కమీషన్ కూడా యివ్వబడును. కావ కావలసినవారు వెంటనే విరివిగా అర్డర్లు యివ్వవచ్చును.
డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి. (M. S. M. Ry)

అన్నిటికంటె భారతస్వాతంత్ర్యం ముఖ్యం

గొప్ప ఆర్థిక స్కీములను జాతీయప్రభుత్వమే నిర్వహింపగలదు

భారతపారిశ్రామికుల ప్రకటన

లండను, జూలై 29: "ఆర్థిక పునర్నిర్మాణముపై నా కెంత అభిమాన మున్నను భారతస్వాతంత్ర్యము అన్నిటికంటె ముఖ్యమని నేను భావించుచున్నాను" అని న్యూస్ క్రానికిల్ విలేఖరియగు స్టూవర్టు గెల్డరుగారితో మాట్లాడుచు శ్రీ జె. ఆర్. డి తాతాగారు చెప్పిరి.

ఆర్థికాభివృద్ధిపై ప్రజలు తమ దృష్టిని కేంద్రీకరింపవలెనని ఉద్బోధించి, ప్రభుత్వమువారు ప్రస్తుతము రాజకీయ సమస్యా పరిష్కారమును కట్టిపెట్ట ప్రయత్నించుచున్నట్లు కనబడుచున్నది. ఇందువిషయమై మీ అభిప్రాయ మేమి? అను ప్రశ్నకు సమాధానంగా తాతాగారు పైవిధముగా చెప్పిరి. 'మొదట స్వాతంత్ర్యము, తరువాత వర్తక వ్యాపారములు'! అను శీర్షికను నేడు న్యూస్ క్రానికిల్ పత్రిక తాతాగారితోను, సర్ హోమీ మోడీగారితోను తమ విలేఖరి గావించిన ప్రసంగమును ప్రచురించుచున్నది.

తాతాగారి యభిప్రాయము

తాతాగారిట్లు చెప్పిరి: మీరు సూచించినదే ప్రభుత్వమువారి విధానమైన యెడల నది అత్యంతశోచనీయమైనదిగా భావించుచున్నాను. ఆర్థికపునర్నిర్మాణముపై నా కెంత అభిమాన మున్నను భారతస్వాతంత్ర్య సమస్య అన్నిటికంటె ముఖ్యమని భావించుచున్నాను. ఆర్థికాభివృద్ధికి సంబంధించిన యే గొప్ప స్కీమునైనను ఒక్క జాతీయ ప్రభుత్వం మాత్రమే అమలు చేయగలదు. ఆర్థికాభివృద్ధికై నూలో కొందరము తయారుచేసిన ప్లానులో ఈ విషయమును స్పష్టముచేసియే యుంటిమి.

భారతప్రజలకు బాగ్యత వహించు జాతీయప్రభుత్వ మేర్పరుపవలెనని భారత పారిశ్రామికులును, వణిక్ శిఖామణులును కోరుచున్నారు. కనుక రాజకీయస్వాతంత్ర్య సమస్య వారివలనుంచి కేవలము ఆర్థికాభివృద్ధిపైదృష్టి కేంద్రీకరించు విధానములో వారు భాగస్వాములై యున్నారని సూచించుట యెంత మాత్రమూ సరికాదు. సర్ ఆర్. దేశ్‌దలాల్‌గారు రాజప్రతినిధి కార్యనిర్వాహక సభలో సభ్యత్వము నంగీకరించుటవల్ల ఆయన ఈవిధానమును ఆమోదింపసిద్ధపడుచున్నాడని తలచుటకూడ తప్పేయగును. జూన్ 3 తేదీని గావించిన రెండుప్రకటనలలో సర్ ఏ. దళాల్‌గారు తనవైఖరిని స్పష్టముగా తెలిపిరి. దేశము నందలి పారిశ్రామిక, వాణిజ్యసంస్థలన్నియు ఇందువిషయమై యిటీవలనే తమ అభిప్రాయమును స్పష్టముగా తెలిపియుండెను. రాజకీయపరిష్కారమునకు అవకాశము కలుగుటకుగాను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులను విడుదల చేయవలెనని సర్ హోమీమోడీ మున్నగు ప్రముఖ పారిశ్రామికులనేకులు విజ్ఞప్తిగావించియుండిరి. కనుక కొన్ని వర్గములలో వ్యాపించియున్నట్లు చెప్పబడుచున్న అపోహలకు తావేలేదు.

సర్ హోమీమోడీ అభిప్రాయము

న్యూస్ క్రానికిల్ విలేఖరితో మాట్లాడుచు సర్ మోడీగారిట్లు చెప్పుచున్నారు: గాంధీజీ ఇటీవలగావించిన ప్రకటనపై బ్రిటనులోను భారతదేశములోను కొన్నివర్గములవారు తెలిపిన అభిప్రాయములనుబట్టి చూచునో, పరిష్కార స్వరూప స్వభావములను గూర్చి కొంతమందికి చిత్రమైన అభిప్రాయములున్నట్లు కనబడును శాసనోల్లంఘనము తిరిగి ప్రారంభింపబడునని స్పష్టముచేయబడినది. కొన్నిమరతులపై కాంగ్రెసువారు జాతీయప్రభుత్వములో పాల్గొనవీలుకనిగూడ స్పష్టముచేయబడినది. ఈసూచనలు అనాచరణీయమైనవిగా ఖండింపబడినవి. బ్రిటిష్‌ప్రభుత్వమువారు కడుపులో నీళ్లుకదలకుండ కూర్చుని ముందు జరగవలసిన అభివృద్ధికి వేచియుండుట తప్ప అన్యమార్గము లేదని ఈ విమర్శకుల యభిప్రాయమై యున్నట్లున్నది. 'రాజకీయాభివృద్ధి కొంతకాలమువరకు వేచియుండవలెను' అని ప్రభువులసభలో ఇండియా సహాయమంత్రి చెప్పియున్నాడు. రాజకీయవిషయములనుండి ఆర్థికవిషయములవైపు దృష్టిమరలించుటకు సిద్ధపడుము ప్రయత్నము జరుగుచున్నదనట కెన్నేని సూచనలు కలవు. స్వపరిపాలనకు ప్రత్యామ్నాయంగా ఆర్థికాభివృద్ధి భారతీయులంగీకరింపరని బ్రిటిష్ ప్రభుత్వమువారు నిజముగా తలచినయెడల యిరువురికుచేసిన గొప్ప పొరబాటులపటి పొరబాటే యిప్పుడుగూడ చేసినవారగుదురు ఇదివరకుచేసిన పొరబాట్లవల్ల మహాసర్గము చేకూరియుండెను. తమ యిష్టికి తాము యజమానులై, ప్రపంచమందలి స్వతంత్రజాతులలో అగ్రస్థానము నలంకరించు హక్కు భారతప్రజలకు కలదు. ఈ హక్కును భారతీయు లెన్నడు విడనాడజాలరు. (పి ప్ర బి.)

డాక్టర్ గోబెల్స్ కొత్త ఉత్తర్వు

సర్వబలసమీకరణకై 'ధర్మకర్త' తొలిచర్య

లండన్, జూలై 29: జర్మనీలో సర్వబల సమీకరణకై నాజీప్రచారకశాఖా మంత్రి డాక్టరుగోబెల్స్ తొలి ఉత్తర్వును జారీచేశాడని జర్మన్ రేడియో శుక్రవారం రాత్రి ప్రకటించింది లేబరు కాంట్రాక్టులు పుచ్చుకుని జాతీయ యుద్ధనిర్వహణంతో సంబంధంలేకుండా దూరంగా వుండి హాయిగా కాలక్షేపం చేస్తున్న వారందరినీ ఈ ఉత్తర్వుక్రింద జర్మన్ ప్రభుత్వం యుద్ధకార్యక్రమాలలోకి సమీకరిస్తుంది. ఇట్టి వ్యక్తులందరూ తక్షణమే తమస సమీపంలో వున్న యుద్ధ కార్యాలయానికి వెళ్లి తమ ఉనికిని తెలియజేయాలి. ఏపనికి ఉపయోగపడతారనితోస్తే ఆ పనిలో వారందరినీ చేర్చుకోవడమవుతుంది తప్పించుకుతిరిగి జర్మన్ ప్రభుత్వాన్ని మోసంచేద్దామని ఎవరైనా ప్రయత్నిస్తే, వారిపై కఠినచర్య తీసుకోబడుతుంది. చేరవలసిన వారందరూ ఈ ఉత్తర్వుకింద యుద్ధకార్యక్రమాలలో చేరారో లేదో ఆగస్టు 15 వ తేదీ తర్వాత ప్రత్యేకంగా తనిఖీ జరుగుతుందని జర్మను న్యూస్ ఏజెన్సీ ప్రకటిస్తున్నది.

సర్ హెన్రీ ఫ్రెంచిగారు

ఇండియా ఆహారసమస్య తెలిసికొనవత్తురు

లండను, జూలై 29: బ్రిటిషుప్రభుత్వమునందు ఆహారశాఖయందు స్థిర కార్యదర్శిగనున్న సర్ హెన్రీఫ్రెంచిగారిని ఇండియాకు కొద్దికాలం పాటు పంపుటకు బ్రిటిషు మంత్రి కర్న. లెవులినుగారు అమెరికాగారి కోర్కెను అంగీకరించిరి. ఫ్రెంచిగారు ఇండియాకుపోయి, అచటి పరిస్థితులను స్వయంగా సెరిగి ఇండియా బ్రిటనుల మధ్య ఆహార రవాణావ్యవహారాల విషయమున అధికారవర్గ సంయోగమునకు తోడ్పడెదరు. రాయిటరు.

అమెరికన్ విమానికుల చంపలేదు

జపాను ఉద్యోగి ప్రకటన

లండన్, జూలై 28: జపాను గడ్డమీద కూలిపడ్డ అమెరికన్ విమానికులను తాము చంపివేయలేదని జపాను వార్తాసంఘానికి చెందిన ఒక ఉద్యోగి యీ దినం ప్రకటించాడు. ఆరీతిగా వెలువడ్డవార్తలకాసదని అతడు చెప్పెను. రాయిటరు.

ముక్డెనుపై దాడి

అమెరికను అతిభారీ బాంబరుల కృషి

కలకత్తా, జూలై 29: 20 వ బాంబరు కమాండునకు చెందిన సూపరు ఫోర్ట్రెసులు పట్టణగలు ముక్డెనులోని పరిశ్రమిక కేంద్రాలపై బాంబులు వేసినవని అమెరికా విమానదళం సర్వసేనానియగు హెన్రీ అర్నాల్డుగారు వాషింగటను కార్యాలయమునుండి ప్రకటించిరి 20 వ బాంబరు కమాండు కేంద్రస్థానం ప్రకటనను ఉదహరించుచు ప్రస్తుతానికి యింతకుమించి వివరాలు తెలియలేదన్నారు.

జపాను అక్రమిత భాగాలపై ప్రథమ పగటిదాడి యిదియే. ముక్డెనులో చాల పెద్ద పరిశ్రమలు పెక్కుగలవు. ముక్డెను నగరం మంచూరియా రాష్ట్రమునకు ముఖ్యపట్నము.

విమానాలు చీనా విమానాశ్రయంనుండి పోయి వుండునని ఎంచబడుచున్నది. 1931 సెప్టెంబరు 18 వ తేదీన జపాను దురాక్రమణ ముక్డెనులోనే ప్రారంభమైనది. ఆ. ప్రె.

సూపరుఫోర్ట్రెసు విమానాలు అమెరికా విమానాలలో మిక్కిలి పెద్దవి. అన్నింటికన్న ఎక్కువ బరువుతో అతిదూరం పోగలవు. చాల ఎత్తునగూడ ఎగురగలవు.

న్యూయార్కు ప్రత్తిహార్కెటు

న్యూయార్కు, జూలై 29:

న్యూయార్కు ప్రత్తి: అర్డోలు 21.24/21.24: డిసెంబరు 20.04/20.04 జనవరి 20.92 / 20.92 మార్చి 20 87 / 20 37 మే 20 68/20 70 జూలై 20 50/20 50 మిడ్లింగ్ హోజరు 21-61

అర్డోలు	(గరిష్ఠధర)	21.27
	(కనిష్ఠధర)	21.19

జాతీయ ప్రభుత్వము అవసరము

లేనియెడల గొప్ప ఆర్థికాభివృద్ధి స్కీములు కొనసాగవు

బొంబాయి, జూలై 29: "మేము సూచించిన ఆర్థిక పునర్నిర్మాణ ప్రణాళికభారత రాజకీయములలో నూతన పోకడలకు కారణ భూతమగు చున్నదనుట నిజము కాదు. ప్రస్తుతము రాజకీయప్రతిష్టంభనము పరిష్కారమై, ప్రజాసత్తాక ప్రభుత్వ పద్ధతులపై నాధారపడు జాతీయస్వాతంత్ర్యము చేకూరినగాని ఆర్థికాభివృద్ధికి యెట్టి గొప్పప్లానును అమలుచేయ వీలులేదనుటకు మా ప్రణాళిక మరియొక నిదర్శనముగా నున్నది" అని నేటి మధ్యాహ్నము సర్. ఆర్. దేశిర్‌దలాల్‌గారి గౌరవార్థమైచేసిన విందులో నుపన్యసించుచు సర్ పురుషోత్తమదాసు తాకూరుదాసుగారు చెప్పిరి.

ప్లానుపై బ్రిటిషు పత్రికలు గావించిన విమర్శలను సర్ పురుషోత్తమ దాసుగారు ఖండించి నిరాకరించిరి. రాజకీయోద్దేశ్యములతో ఈ ప్లానును తయారుచేసినదనియు, ప్రజాసత్తాక ప్రభుత్వ సూత్రములపై నాధారపడు జాతీయ ప్రభుత్వాశయమునుండి నియంతృత్వము వైపు ప్రజల దృష్టిని మరల్చుటకు ప్లానుద్దేశ్యమనియు ఎకనమిస్టుపత్రిక గావించిన వ్యాఖ్యను సర్ పురుషోత్తందాసుగారు నిరాకరించిరి. "ప్రజల తోడ్పాటుపై నాధారపడు జాతీయ ప్రభుత్వ మేర్పడవలెననియు, దానిలో దేశమునందలి అన్ని ముఖ్యవర్గములవారికి ప్రాతినిధ్య ముండవలెననియు మా నివేదికలో మేము స్పష్టముచేసి యుంటిమి. రాష్ట్రీయ ప్రభుత్వముల చర్యలను మన్నయము చేయుటకు కేంద్రప్రభుత్వమునకు స్వకక్షిద్దగుణాకల అధికారములకు లోబడి రాష్ట్రములకు విశేషాధికారము లిచ్చు ప్రభుత్వము నేర్పరుపవలెనని గూడ మేము చెప్పియుంటిమి" అని సర్ పురుషోత్తమదాసుగా రనిరి.

క్రొత్త ఉద్యోగమును దళాల్‌గారు జయప్రదముగా నిర్వహించుగాక యని కోరుచు సర్ పురుషోత్తమదాసుగా రిట్లు చెప్పిరి. ఇప్పుడు దేశములో నుదయించిన క్లిష్ట ఆర్థిక సమస్యలు దేశములో నెప్పుడు ఉదయించి యుండలేదు. సర్ ఆర్దేశ్‌గారి కాలములో ఈ సమస్యలు చాలవరకు పరిష్కారమగునని నమ్ముచున్నాను. ముందు అధికారములోనికివచ్చు జాతీయ ప్రభుత్వము నిర్వహింపవలసిన ఆర్థిక సాంఘికాభివృద్ధి స్కీములను సమగ్రంగా తయారుచేయుట ఆయన కర్తవ్యమని నేను భావించుచున్నాను." అ. ప్రె.

వార్సాకు 20 మైళ్లలో ఎర్రసైన్యం

మాస్కో, జూలై 29: సోవియటు ఫిరంగులు డైవుబాంబర్లు వార్సా పరిసరరక్షణాలపై దెబ్బతీస్తున్నాయనిన్నీ, రవ్వనుటాంకులు వార్సాకు ఆగ్నేయంగా 20 మైళ్ల సమీపమునకు చేరియున్నాయనిన్నీ తెలుస్తోంది. పోలిష్ ప్రధాన పట్టణంమీదికి 30 మైళ్లి రంగంలో పెద్ద ఎత్తుగా విజృంభించటానికి ఎర్రసైన్యం యత్నిస్తోంది. ఇంకా కొన్నిదళాలు ఉత్తరంగాపోయి తూర్పు దిశగా దాడి సాగిస్తున్నవి. ఎర్రసైన్యం యిపుడు వార్సాకు కనుమూపు పేరలో నున్నట్లు ఆకాశవార్తలు తెలుపుచున్నయి ఈ ప్రదేశమున సోవియటు శతఘ్నులమ్రోత అంతులేకుండా వినిపిస్తోంది. జర్మనులు తమ శిబిరాన్ని రక్షించుకోనేందుకు కొత్తబలాలను యుద్ధరంగానికి పంపి ప్రతిఘటిస్తున్నారు. కాని వాటిని రవ్వకొబలాలు వెనుకకు నెట్టివేస్తున్నయి.

వార్సాకు దక్షిణాన మార్షల్ కోనివుదళాలు ప్రెజెమ్జిల్‌నుండి క్రాకోమీదికి ఉరుకుతున్నయి. పోలెండు ముఖ్యపట్టణానికి యీశాన్యంగా బ్రెస్టు లిటావుస్కు రంగంలో ఒక పెద్ద రవ్వయుద్ధమేనేచే చుట్టుముట్టబడ్డ మూడు జర్మను డివిజనుల నిర్మూలన కార్యం పూర్తికాగానే ఆ బలాలు వార్సాపై విజృంభించుటకు అవకాశం కలుగును.

బాల్టికుదేశాల మీదికి రష్యనుల పురోగమనం కడుపేగంతో సాగుతోంది. రష్యనులు రేలిచే ప్రతి అడుగుకూ జర్మనులకు ప్రమాదం హెచ్చుతోంది. నీమోలిలైరైల్వే స్థానానికి ఆవలగా రష్యనులు ముందుకు సాగుచున్న కొద్దీ జర్మనులు తప్పించుకొని పోగల ప్రదేశపు విస్తీర్ణం 50 మైళ్లకంటె తక్కువగుచున్నది.

వార్సాకు ఆగ్నేయంగా జర్మనులు సోవియటు పురోగమనమును అడ్డుటకు కొత్తటాంకులు విశేషయుద్ధసామగ్రి అయత్తపరచి పట్టుదలతో ప్రతిఘటింపయత్నిస్తున్నారు.

జిన్నా ప్రసంగము

(1-వ పేజీ తరువాయి)

దలచేయు నిర్ణయించుటకు ముందు నన్ను చూడగోరినవో ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాను" అని గాంధి రాసెను కాని పైప్రాయి 22/6 తేదిన నిరాకరించెను. ఈ నిరాకరణ పూనాలో అందరికి విచారం కలిగించిందట.

గెల్డరు దలారితనం

కాని బ్రిటిషు విలేఖరి గెల్డరు దళారితనం ద్వారానైన వావెలప్రభుని చూడాలను గాంధి ఆశకు ప్రయత్నంకూడ సరితప్పింది. ఈ ముఖ్యావసరమున రాజగోపాలాచారిగారు పూనాలో నుండెను. ఇతను వేరొక దలారివలె ఏకారణం లేకుండా తన 8/4 లేఖకు జబాబు రాయలేదని ఫిర్యాదుచేయుచు పంపిన తంతి అకస్మాత్తుగ నాకు 30/6 తేదీన అందినది. దానికి జవాబు అదివరకే ఏప్రిలులోనే ఒసంగబడినది వేరొక జబాబు అక్కరలేదని రాజగోపాలాచారికి బాగా తెలుసు. ప్రణాళికను దానికి నాయొక్క నిరాకరణముకూడ ప్రకటించెదనని ఆతడు నన్ను బెదరించెను. ఆతంతి గాంధీగారి ఆమోదంపైనే పంపుచున్నానని తెల్పుచు నిరాకరణగూర్చి వేరొకసారి ఆలోచించుమని హెచ్చరించెను. నేను ప్రణాళికను నిరాకరించెననుట నిజంకాదనియు, నిజాన్ని ఆతడు కాదనకపోవడం సంతోష ప్రదమనియు తెల్పుచు నేను జబాబు పంపితిని. అయినను ఉత్తరప్రత్యుత్తరాలు అకస్మాత్తుగ ప్రకటింపబడినవి. అందువలన ప్రజాదృష్టిలో, యావత్ప్రపంచదృష్టిలో ముఖ్యంగా ముస్లిములదృష్టిలో నా తప్పు విచారింపబడాలని భావించితి. వెంటనే కబురు పోయింది; కాంగ్రెసు పత్రికలు నాపై అనేక నేరాలు క్రోడీకరించాయి. కొన్ని పత్రికలు నేను ఇండియా స్వాతంత్ర్యానికి అడ్డు తగులుచున్నాననియు, ముస్లిములు నన్ను తరిమేయాలనియు వ్రాసినవి. గాంధి కూడ యీ సమయాన యీ ప్రచారాన్ని దేశంలో ప్రోత్సహించుట ఆశ్చర్యంగా వుంది. 13/7 వ తేదీన వారి ఇంటర్వ్యూలో బ్రిటిషుప్రభుత్వం నన్నొక తడ కడ్డుగ ఉపయోగించు చున్నదనియు "ఇండియా ఆశయములను నిరోధించుటకు యీదుష్టకుట్రను అణచివేయాల"నియు గాంధి తెలిపెను. రాజగోపాలాచారి గాంధిగారి అనుమతితో ప్రారంభించిన హిందూముస్లిము సఖ్యత రాయబారాలకు వెనుక కథయిది. వివిధరీతులకు ప్రకటనల ఖండనల ఫలితంగా తేలిన సారాంశం ఏమంటే, నేనిపుడు నాపయిగల నేరాలోపణలకు జవాబు చెప్పకోవలసియుంది.

జిన్నాగారి సంజాయిషీ

గాంధిగారు చెప్పినట్లు "నా పాపం" ఏమంటే తన సూచనలను నా వర్కింగు కమిటీ చర్చకు పంపుటకు రాజగోపాలాచారి అనుమతి కోరితిని. గాంధిగారు యిపుడు జెయిలులో లేరు. కనుక వారేమి సూచనలు చేయదలచిరో అని స్వయంగా నాకు పంపితే నా వర్కింగుకమిటీ ఎదుట నుంచెదనంటిని. ఇందులేమి అక్షేపణకలదు? గాంధి రాజగోపాలాచార్లనుసరించిన మార్గం నాకు నచ్చలేదు. ముస్లింలీగేకాదు, ఇండియాలోగాని యితర దేశాలలోగాని నిష్పాక్షికులెవరు స్వతంత్రంగా విచారింపదలచినా విచారణకు సిద్ధంగానున్నాను.

సూచనల విమర్శ

ఇక ప్రణాళికగూర్చి చూద్దాం. ఈ సూచనలగూర్చి చర్చించుటకుగాని మార్చుటకుగాని వీలులేదు. వింటేను లేకుంటే లేదన్నట్లు చెప్పిరి. కాంగ్రెసుపద్ధతి బ్రిటిషుసామ్రాజ్యతత్వాన్ని మించిపోయింది. క్రిప్సుసూచనలకుకూడా బ్రిటిషుప్రభుత్వం యొక్క దన్ను ఉన్నది. బ్రిటిష్ ప్రభుత్వం తన మంత్రివర్గంలో ఒకరిని ఇంతదూరం పంపి స్వయంగా కాంగ్రెసును ముస్లిములిరును చూడగోరెను. క్రిప్సుగారు రెండువారాలుపైగా కాంగ్రెసు ముస్లిములీగు నాయకులతో సంప్రదించి వారి సందేహాలన్నింటికి బదులుచెప్పిరి. అయితే క్రిప్సు సూచనలలో ప్రధానలోపంగూడ, అవి మార్చ వీలులేదుటే. అందుకే అతని రాయబారం విఫలమయిందికూడను. గాంధి రాజగోపాలాచార్లు పులినిమించిన పుట్రలవలె నున్నారు ఇది కేవలం నిరంకుశత్వం, రాజీనికోరేభావం కాదు. అసలు రాజగోపాలాచారి కాంగ్రెసునుండి తరిమివేయబడినవాడు. అతను స్వంతంగా ఏమిప్రయత్నంచేసినా దానికి గాంధి అనుమతియే ఉన్నబలమంతాను. గాంధి యిపుడు విడుదలయిన స్వతంత్రుడు. ఈవిషమసమస్య హిందూముస్లిము ఒడంబడిక కుదుర్చవలసిన బాధ్యత దలారి లెవ్వరిద్వారా కాక అతనే స్వయంగా వహించాలి. కాని గాంధి చాల జబ్బుగానున్నాడు. దీనివిషయం ఎవరేమడిగినా రాజగోపాలాచారిని చూపిస్తున్నాడు. తాను జెయిలులో నుండగానే రాజగోపాలాచారి సూచనలకు అంగీకరించితినెను. ఇప్పటికి 16 నెలలయిందట. అయినా, యీ విషయం యిప్పటికి నాకందనటు వంటి 4-5-43 లేఖలో ఎందుకు పేర్కొనలేదో తెలియకున్నది.

అయితే ఇపుడు వాటిని ప్రజాళికలనకుండా సూచన లంటున్నారు. వీటిని తానూ, గాంధిజీ సమష్టిగా తయారుచేసిన ప్రణాళికలని రాజగోపాలాచారిగారంటూ ఉంటే గాంధిజీమాత్రం వాటికి తన అంగీకార మివ్వనివిమాత్రం అటున్నాడు. కాబట్టి ఏహోదాలో గాంధిజీ వాటికి అంగీకరించాడు అన్నప్రశ్న వస్తుంది? ఆయన కాంగ్రెసులో పాలక సభ్యుడుకూడా కాదు. ఆయన అనేక హోదాలలో మాట్లాడుతూ ఉంటాడు. వ్యక్తిగతమైన హోదా, కాంగ్రెసు నియంత హోదా మహాత్ముని హోదా అనేవి ఉన్నవి. ఇవి అంతర్వాణి ప్రబోధనను సరించి నడుస్తూ ఉంటాయి. ఆయన సత్యాగ్రహి కూడాను. ఆ సత్యాగ్రహ తత్వమంటే ఏమిటో చెప్పే అధికారమంతా ఆయనదే. ఆయన సనాతనుడు గాని హిందువుకాడు. ఆయన హిందూమతం సాంతసృష్టి. ఏ సమయంలో ఏహోదాలో మాట్లాడుతాడో చెప్పటం కష్టం. వారు లిగు నిబంధనలను కనుకపతిస్తే దాని అధ్యక్షుడైన నా హోదా ఆయనకు బోధపడగలదు.

1939 సం॥లో గాంధి రాజప్రతినిధి లిన్‌లిత్‌గో ప్రభువును చూచినపుడు, లండనులోని వెస్టుమినిస్టరు అబ్బే బాంబులకు గురియయి శిథిలమవుతుందనే తలపువచ్చేసరికి ఆయన కంటివెంట నీరుకారిన దృశ్యం నాకింక జ్ఞాపకం ఉన్నది. "ప్రాన్సు, ఇంగ్లండు అపజయంపొందేటపుడుకూడా భారతస్వాతంత్ర్యంవల్ల ప్రయోజన మేమిటని" అన్నాడు. యుద్ధనిర్వహణకు సంపూర్ణ సహాయం చేస్తానని చెప్పాడు. అయితే వారం తిరగకముందే కాంగ్రెసు కార్యసంఘమువారు తక్షణమే స్వాతంత్ర్యవాంఛను తృప్తిపరచక పోయినట్లయితే సహాయ నిరాకరణము చేస్తామని తీర్మానించారు. దానికి తొలిచర్యగా కేంద్రశాసన సభా కాంగ్రెసు సభ్యులను బయటికి రమ్మన్నారు. గాంధిగారు ఆ చర్యను సమర్థించారు. అంతేకాక తాను ఒంటిమనిషనని చెప్పి, రాజప్రతినిధిని కాంగ్రెసుతో రాజీచేసుకోమన్నాడు. ఇతడు ఆయన అంగీకరించిన ప్రతివాదనలనుగురించి ఆలోచించుదాము. వాటిగురించి రాజగోపాలాచారిగారు చెప్పినదే చెపుతున్నాను. "గాంధి ఏ ప్రత్యేక అధికారహోదాలో కాక తన వ్యక్తిగతమైన హోదాలో ఈ ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదించి నన్ను మీతో మాట్లాడవలసినదని చెప్పారు. గాంధిజీ అంగీకరించారు కాబట్టి, కాంగ్రెసువారు కూడా ఆమోదించవచ్చు." అని రాజగోపాలాచారిగారు నాకిచ్చిన తంతిలో చెప్పారు. ఆయన పంచగనిసంచి ఈనెల 16న ఇచ్చిన తంతిలో "నేనీపనికి బూకకొని రెండేండ్లు అయినది. గాంధిజీ పరిపూర్ణాంగీకారంకూడా సంపాదించాను. 1940 లో లీగు అడిగినదంతా నేచేసిన ప్రతిపాదనలు అంగీకరిస్తున్నాయి" అని చెప్పాడు. లీగు తీర్మానాన్ని అపహాస్యం చేయుటమేకాక, దానికి ఎసరు పెట్టడం కూడాను. ఎందుకంటే ఆతీర్మానంలో, ప్రజానిర్ణయంఅన్నమాటగాని, విల్లావారిగా అని గాని ఎక్కడ ఉన్నది? వాడుకోవిన ప్రకారము అంగీకరిస్తే లీగునికట్టివేసినట్లవుతుంది, గాంధి తన ఏహోదాలో అంగీకారాన్ని ఉపసంహరించుకోవచ్చు.

ఆయన మరతులను ఆలోచిద్దాం. "రాజ్యాంగ విధానం ఈ క్రింది మరతులకు లోబడి ఉండాలి మరి ఆరాజ్యాంగం ఏమిటో చెప్పలేదు. తరువాత సంపూర్ణ స్వాతంత్ర్యమును ఆమోదించాలన్నారు. మనం దానికి అడ్డుగానున్నట్లు? కాంగ్రెసుతో కలిసి యుద్ధకాలమంత్రివర్గాన్ని ఏర్పాటు చెయ్యవలెనట? అంటే మనం కాంగ్రెసుకంటె తక్కువ వారమని అభిప్రాయం కాబోలు! ఆప్రభుత్వస్వభావము, దానిలో ఎవరెవరుండేది, దాని అధికారా లేమిటో చెప్పలేదు. యుద్ధానంతరం ముస్లిములు ఎప్పుడనగా యున్న ప్రాంతాలను నిర్ణయించటానికి ఏర్పరుస్తామన్న సంఘాన్ని ఎవరు నిర్ణయిస్తారు. దానిలో ఎవరెవరుంటారు! దాని అధికారాలేమిటి! దాని నిర్ణయాలను అమలు జరిపే దెవరు? అందరూ తమ అభిప్రాయానుసారంగా ముందు ప్రచారం చేసికోవచ్చునన్నాడు. కాని ఒడంబడికమాత్రం లీగు కాంగ్రెసువారులమధ్యనే అంటున్నాడు. విడిపోయే పక్షంలో రక్షణ, వాణిజ్యం మొదలైనవాటికి మెప్పం రాకుండా ఒడంబడిక చేసికోవచ్చునన్నారు కాని దాని అర్థం అంతతేలికగా బోధపడదు. మెప్పం అనేది ఎవరినుంచి. బ్రిటిషుప్రభుత్వం అధికారాన్ని 'బాధ్యతను' "భారతప్రభుత్వానికి" అప్పగించినపుడే ఈ సూచనలు అమలు జరపడం అనేది వస్తుంది మరి ఈభారతప్రభుత్వమంటే ఎవరు? ఆ గస్టు తీర్మాన సందర్భంలో గాంధి అధికారం పోయి యుండవచ్చునుగాని ఆ తీర్మానానికి కాలదోషమాత్రం పట్టలేదు. ఆ తీర్మానం ముసిలిముల అభివృద్ధికి నిరోధకరమైనది. కాబట్టి ముసిలిముల క్షేమంకోసం అది కూలవలిసియున్నది. అరమర లేకుండా విస్పష్టంగా పాకిస్థాను సూత్రమును అనాదిస్తూలీగుతో గాంధిజీచేతు బుకలిసిన అతనికి భారతీయులలో కోటానుకోట్లకు అత్యంత ప్రియమైన భారతస్వాతంత్ర్యమును దరిచేరగలము. గాంధి-రాజగోపాలాచారిగారి పద్ధతులు కంటికి పెట్టవలసినది. తుంటికి పెట్టినట్లున్నవి. కాబట్

ధర్మచక్రము

[నవల]

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు

సప్తమాధ్యాయము

ఆ దుఃఖభారమున భట్టిదేవి యారాత్రి శిశువు ప్రసవించెను. ఆడశిశువు కలిగెను. వీరపురుషమదత్తునకు కలిగిన శిశువాడశిశువగుటతో నొక సంతోషముకలిగెను. అతని మనస్సులో నిక్ష్వాకువంశమున మరియు తన గర్భమున నింకొక మగశిశువు కలుగుట యన్న వైముఖ్యము వ్యాపించియుండెను. తాను శాంతిమూలునిరాజ్యము నవభించుటకు యోగ్యుడు కాడని యుతనికా రాజ్యార్హత లేదనియు, తన కుమారునకు లేదనియు నతని యంతరాంతరములో మనోదఘ్నముకాని ఒక యూహ ఆ యూహ యతనికున్నదని చెప్పుటకును వీలులేదు. లేదని చెప్పుటకును వీలులేదు. ఆ యూహ నడివేసంగిలో మట్టమధ్యాహ్నము నాకాశమున మొగిలున్నదా? లేదా? యను తర్కమువంటి యూహ. ఆ మొగిలున్నదని మార్తాండునకు తెలియదు. ఆకాశమునకు తెలియదు. గ్రీష్మర్తువునకు తెలియదు. ఇది వరకే బాహుబల శాంతి మూలుడు కలడు. ఈ యూహ యున్నచో నతడాయూహకు ప్రతిస్పర్ధి, మరియొక సుతుడు కలిగినచో నతడు రాజ్యాధికారి కాలేడు. ఈయూహకును మరియొక మగశిశువునకును సంబంధము లేదు. లేకపోయినను, ఈయూహకు సంబంధములేని పురుష సంతానమునందు వీరపురుషదత్తునకు విరోధము. ఆ విరోధము, వైముఖ్యము స్త్రీ సంతాన మనుటతోడనే మహారాజు ప్రాణము తెప్పరిలిన తెప్పిరులుట ప్రకటించెను. స్త్రీ సంతాన మనుటతోడనే మహారాజు మహానంది నిమగ్నుడాయెను. తన శిశువును చూచుట కంతఃపురమునకు పోయెను. శిశువును బోర్లాడించి దాదులు పొత్తిళ్లలో నుంచిరి స్నానమాడి శుద్ధవస్త్రధారణియైన పట్టమహిషి తడిసిన దూది పింజవలె, దుమ్ముకొని నడిమంచమున కూర్చొనెను. మహారాజు తొలుదొల్త పట్టమహిషివంక చూచెను. ఓహో భట్టిదేవి! ఈ భట్టిదేవి కన్నులు ఆ నాటిసాయంకాలమున తనవంక చూచిన కన్నులేనా? పాడీనమై ప్రార్థనామధురమై, సమాధానాభిముఖము, తన మనోభావాకాంక్షాపూర్తియైన ఆనాటి సాయంకాలము నందలి భట్టిదేవీవదనము ఈ భట్టిదేవి వదనమేనా? ప్రేమ చకితము, మధురాతురోచ్చారణా స్పంద జనప్రతాంచల సకుమారమైన యా భట్టిదేవియధరమేనా ఈ భట్టిదేవియధరము. సద్యః ప్రసూతయైన సద్యస్స్నాతయైన యేయా భార్యయొక్క కనుదమ్ములు తాత్కాలికభర్తృదర్శన విశదలిత మధుర లజ్జాస్నిగ్ధరోచిస్మితములు కావు. ఆ భట్టిదేవియు వీరపురుషుని తేజస్సును శిశువు గాదించి తాను తాను భారముతీసిన యొక ప్రత్యేకవ్యక్తిరేఖలై, ఋణముతీర్చిన యొక జీవునివలె, తనపై నిలిచిన నీటిబొట్టు సూర్యకిరణములచేత నాకర్షింపబడగా మిగిలిన పద్మపత్రయోగినివలె, నిరంజనముగా హర్షించెను. మహారాజు ఈ భట్టిదేవిని చూచి పదినెలలైనది. ఈ భట్టిదేవి పట్టి శ్రీయొక్క మధుర ప్రేమ కథా సమాకృష్టహృదయయై తత్పోవనమాదరస్నిగ్ధయై, అన మహారాజ్ఞత్వమును వదలి పట్టి ద్వారమున వీరపురుషదత్తుని ప్రేయసిగా పరిణమించిన యొకమధురమూర్తివలె కాక తత్పూర్వము వీరపురుషు డొగినదియు, నైదేండ్లుగా మహారాజ్ఞత్వము మూర్తికట్టినదియు, అనభిగమ్యయై శిలాఘటమున గంభీర జలతరంగములచేత తాడన మానరించునదివోలె నైనదియునైన భట్టిదేవి వలె కన్పించెను. భట్టిదేవి చెప్పనే చెప్పెను. ఓయి మహారాజా! నీ తేజస్సు నా గర్భనిహితమైనప్పుడు నేను నీకు భార్యగా నగుచున్నాను. నీ తేజస్సునకు నేను అగినట్లే తమను. తన తేజస్సామెయుండున్నంత వరకు తన కామె భార్య. తేజస్సు చలివడినంతనే ఆమె మరల భట్టిదేవి. ఓహో ఇది యేమి విచిత్రస్త్రీత్వము. ఈ భట్టి పరమసుశీల. తనయందు పరమ పతివ్రత. ఆమెకు తనయందు ప్రేమలేదు. ప్రేమ లేకపోవుట యేమి? ఉన్నది. తనతేజస్సు నామె ధరించినప్పుడు ఆమె లీనాగ్నియై శమీవృక్షమువలె నుండును. ఆ తేజస్సు, తనసుండి తొలగినంత మరియొక ప్రత్యేక వ్యక్తి, తనకు నామెకు సంబంధము లేనట్లుండును. ఆ భట్టిదేవి యన్న నేత్రాంశువులు వీరపురుషదత్తుని హృదయములో వ్యాపించి అచటనున్న ఇన్నాళ్లు పొగనుపడి యున్న భట్టిదేవి విరహాగ్నిం ధనము మరల సెగగన త్రోసెను. గ్రామ బహిర్గతుడైన సోమయాజి తనయగ్ని కుండమును ముసుకతో కప్పి మరల తాను తిరిగి వచ్చువరకు చల్లారకున్న పిటకములను సమభ్యాసనియమిత కాలమున వచ్చు నాటికి పై యుముక హస్తాంగుళుల తొలగించి నూతనేంధనము లర్పించి చేయడ్డమిడి యాది యగ్ని చేసినట్లు భట్టిదేవి యీ తన చూపులతో రాజు నెదలో మరల విరహాగ్ని నుద్దీపింపచేసెను. రాజు తాళుకొన లేకపోయెను. అతని కన్నులప్రయత్నముగ శిశువువంక మరలెను. అచటి దాదియు శిశువును రాజునకు చూపించెను ఆ శిశువును చూచినతనే రాజున కొక విచిత్రానుభూతి కలిగెను. విరహాగ్ని యంతర్దహనము మాని బహిర్జ్వాలమై బహిర్దహన ప్రచార తీక్ష్ణముగా నున్నట్లు తోచెను. ఇన్నాళ్లు భట్టిదేవి విరహము తన్నుదహించెను. ఆ శిశువే మో యిట్లు చెప్పెను 'ఈ యగ్నిని నిన్నిక దహింపనీయను. ఈ యగ్నిచేత పరులను దహింపుము. ఈ యగ్నిని నా తల్లి నీయందు సంధానము చేసెను. ఆ యగ్నినుండి పుట్టిన మరియొక యగ్నిని నేను. తొలంతటి యగ్నికి దరాన శక్తి తగ్గినది. నన్నాధారము చేసికొని నీ పగ సాధింపుము. నిన్ను భట్టిదేవి నిరాదరించెను. తిరస్కరించెను. ఆ నిరాదరము ఆ తిరస్కారము నీవు నన్నాదరవు చేసికొని పెపత్రొక్కుము' అని చెప్పినట్లుండెను. రాజునకు భట్టిదేవి విరహాగ్ని కొంత యుపశమించినట్లయ్యెను. బాహుబల శాంతి మూలుడు భట్టిదేవీగర్భము అతడు శాంతింప చేయలేని ఈ విరహాగ్నిని ఈ యాడిశిశువట్లు శాంతింప చేయుజాలెను. ఈ శిశువు శ్రీమూర్తి, పగతీర్చినను పగ పేర్చినను శ్రీమూర్తిద్వారా జరుగవలయును. భట్టిదేవికి తన స్త్రీ సంతానము ఎంత వాడియైన తనమీది పగతీరుటకు సాధనము పురుష సంతానమంత కాదని తెలిసినది. ఆమె మహారాజ్ఞత్వము శూన్యదృక్కాంతి ప్రసార మాత్రముగా నలిచి పోయినది. రాజునకు లోనుండి యొక యానంద తరంగము వచ్చెను. అది యానంద తరంగము కాదు ఒక ప్రత్యాఘాతతరంగము. రాజు వెలిపోయెను.

ఆ రేయెల్ల రాజునకు నిదురలేదు. మరునాటి ప్రొద్దున రాజు భదంతాచార్యునకు కబురంపించెను. భదంతు డరుదెంచెను రాజు ఆచార్యునకు సాష్టాంగ నమస్కారముచేసి యిట్లనెను, "ఆచార్యా! నేను నీకు శరణాగతుడ నగుచున్నాను. నా యాత్మకు శాంతిలేదు. నాకీ శాంతికుదిర్చి పెట్టుము నేను, భదంతుడు గడియ సేపు మౌనముద్రవహించి యిట్లనెను, 'రాజా! నీ యీ స్థితినూహించి నా కొక విషయము జ్ఞాపకము వచ్చినది. మగ్గయనికౌయాస్థమని యొక కథకలదు. బుద్ధదేవుడు బ్రతికియున్నపుడు బింబిసార నృపాలుడు కాశ్మీర దేశమున గల తక్షశిలా నగరాధిపతియైన పుక్కుసాతియను ధాత్రీశ్వరునకు బౌద్ధధర్మమును రాజ్యపాలనమునుండి యొక యాడమీద వ్రాసి పంపెను బింబిసారుడును పుక్కుసాతి యను మిత్రులు. ఈ తక్షశిలాపతి యా సూర్తములను చూచి రాజ్యము పరిత్యజించినను, వేమమునందలి మానసీయత పరిత్యజించలేదు. బుద్ధుడు పరమశేషుతుడ వేమమున నుండెను తామిద్దరు నొకటే బసలో నుండుట రాజస కంగీకార్యమునుకో కాదో యని బుద్ధదేవు డిట్లనియెను, 'సోదరుడా! నీ కిబ్బందిగా లేదో మన మిద్దరమీ రాత్రి ఇచ్చటనే బసచేయుదమని. ఇరువురును పద్మాసనములు వేసికొని ఎదురెదురుగా కూర్చుండిరి. బుద్ధదేవు డిట్లనియెను, 'ఓయి నీ మొగమునందు తేజస్సు గోచరించుచున్నది. నీ ధర్మమును, గురువును, రాజ్యమును నీవేల పరిత్యజించి వచ్చితివని. రాశిట్లనెను, 'ఓయి భిక్షుకా శాక్యుడవైన గౌతముని ధర్మము నన్ను కదల్చివైచినది. బుద్ధుడు: యిప్పుడా గౌతముని ఎచ్చట నున్నాడో తెలియునా? రాజు: ఉత్తర దేశమున శ్రావస్తిలో నున్నాడు. బుద్ధుడు: నీ వాయనను చూచితివా? నీ కిప్పుడతడు కన్పించినచో నీవు గుర్తించగలవా? రాజు: మిత్రుడా నేనతనిని చూచినచో గుర్తుపట్టలేను. బుద్ధుడు: భిక్షుకా నేను గౌతముని ధర్మము నుపదేశింతును వినుము. నన్నుజుడు ఆరు భూతములయొక్క సమాహారము. భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, జ్ఞానము, ఈ ఆరు భూతములలో మనుజుడు ఆరు ఇంద్రియముల ద్వారా సంపర్కము కలిగియుండును. మనుజుడు పదునెనిమిది త్రోవల నీ ప్రపంచముతో సంబంధము కలిగి యున్నాడు. అతడు నాలుగు కాళ్లుగల పీఠముపైనిలుచున్నచో అతని మనోభ్రమణమాగును. అప్పుడతడు నిజమైన భిక్షుకుడగును. ఆ పీఠమునకు నాలుగు కోళ్ళను ఒకటి ఆర్యదృష్టి. దీనివలన సర్వదుఃఖములు నశించును. రెండవది నిర్వాణము. మూడవది వైరాగ్యము. దీనివలన కామద్వేషమిథ్యాజ్ఞానములు నశించును అని ఈ నాల్గు పీఠముల స్వరూపము నుపన్యసించెను. తక్షశిలాపతి ఉద్వేగనుడై ఓగురువా! నాయజ్ఞానము నశించెను. నిన్ను పోదరభిక్షువులే చూచిన నా యజ్ఞానమును మన్నింపుము అని పాదాభివందన మాచరించెను. ఓయి రాజా! నీ వింతకుముందు నాయాత్మ ఏమి కావలయునని ప్రశ్నించితివి. పరియత్తి హేతు సత్య నిసత్త నిజ్జీవితా రూపమైన ధర్మమును మించి మరియేదియును లేదు. పరియత్తియనగా బౌద్ధ సిద్ధాంతములు. బౌద్ధమతగ్రంథములు. హేతువు హేతువు సత్యమనగా ధర్మాధర్మములయొక్క ఫలములయొక్క విభిన్నత్వము. అధర్మము నరకమును పొందించును. ధర్మము స్వర్గమును పొందించును. నిసత్త నిజ్జీవిత అనగా ఆనాత్మత్వము. ఇదియంతయు కలసి ధర్మమనబడును. ఆత్మయనున దెచ్చటనున్నది? ఇది సూన్యమైనది. ప్రపంచక మంతియు సూన్యమయము. ఇందులో ఆత్మలేదు. నేను అనిలేదు, నాస్వభావమనునదిలేదు. పంచేంద్రియములయందుకొని, మనస్సు యందుకొని, అహంత్వము లేదు. ఇది ప్రకృతి సహజమైన లక్షణము. ఇదియే నిసత్త నిజ్జీవితా లక్షణము. ఆత్మయని, ఆత్మ సంబంధమని ఎట్లుండగలదు. ఆ లేనిది నిత్యమెట్లు కాగలదు. అవికారమెట్లు కాగలదు. పరిణామయి తన్య మెట్లు కాగలదు. అదియొక మూఢసిద్ధాంతము. అందరు జీవులును బ్రతుకుచున్నారు. వికారములు పొందుచున్నారు ఈ వికారమును పొందుచున్న ఈ ప్రపంచముకంటె భిన్నమైనది లేదు. ఇది అనిత్యము మారుచుండును. దుఃఖము ననుభవించుచుండును. సంయుత్తనికాయ సుత్తములు ఇట్లు చెప్పబడెను. అనంతమైన కాలములో దేవతలుకూడ ఈ మహా యాశాధ్యమును విడ్డలంకుగు. అప్పుడొక బోధిసత్త్వు డవతరించును. మృగరాజులుసంజవేళ గుహాముఖమునుండి వెలువడగా సర్వమృగములు భయకంపితములై దాగియున్నట్లు సర్వదేవమానవపిశాచయక్షులును అతని వాక్చ్ఛరణముచేత మూకీభూతులగుదురు. అప్పుడాయన ధర్మోపదేశము చేయును. సర్వభూతములు జ్ఞానము పొందును మద్దగాపై కుదించుకొని మరల నశించిపోవునో ఆమహాకర్మము నుపదేశించును. అప్పటికి దేవతలదరికి తెలియును. ఆరే మనమందరము నిన్యుల మనుకొంటిమే! మనందరము నశించిపోయెదు వారమే నా? యని. ఈ విషయమే కథా సూత్రమున కూడ నున్నది. సత్యలోక పతియైన బాక నామక బ్రహ్మ ఒకప్పుడు బుద్ధునకు కన్పించి తాను సరంజరుడనని సృష్టిస్థితిలయముల కతీతుడనని తనలోకమే ముక్తియని చెప్పెను. బుద్ధదేవుడు సమాధానము చెప్పెను 'ఓయీ నీ సత్యలోకము శాశ్వతమని కేవలమని, ఇది యే నిర్వాణమని నీ యజ్ఞానము చేత నీ వనుకొనుచున్నావని. ఆత్మయనునది లేదు అది కల్పితము. ఉండుటకు వీలులేదు ధర్మమొక్కటే కలదు. ధర్మాచరణముచేత నిర్వాణము పొందగలవు. ధర్మమైన యూహలు, ఆశయము, మాట, ప్రవర్తన, బ్రతుకు, ప్రయత్నము, జ్ఞానము, శ్రద్ధ, ఈ ఎనిమిది ఎధములైన మార్గము చేతనే నిర్వాణము ప్రాప్తించును. పెపత్రోపలేదు. ఆత్మయని యొకటు కల్పించుకొని దానిని సాధించుటకు కర్మములని యజ్ఞములని, వాని ననుసరించి వర్ణములని చేసికొన్న హింసాతీవనము నిత్యవరకహేతువు. ఇది నీకు చెప్పితిని. నీవాలోచించుకొమ్ము. బౌద్ధమతము గ్రంథములలోనున్నది చదువుము. దానిని విశ్వసింపుము. అచ్చటనుండు ప్రతి సమాధానము చెప్పరాదు, అన్న మూర్ఖమతము కాదు. తర్కముమీద నాధారపడినమతము. నీవు మాయనిది మాచిట్లు చెప్పినచో లేని గున్నట్లు చెప్పుట. అనంతకాలముగా నీ సృష్టియిట్లే జరుగుచున్నది దీని నొకడు సృష్టించెనని, ఒకడు పోషించునని, ఒకడు చంపునని నీవెటు చెప్పగలవు. ఇది ప్రకృతి లక్షణము. స్త్రీపురుష సంయోగముచేత జంతువులు పుట్టుట నిసర్గము. పెరుగుటయు, సుఖభ్రాంతియు, దుఃఖానుభూతియు, మరణమును నిసర్గములు. వెనకకు వెనుకకు పోయి మొదట నిట్లుండి ఉండవచ్చునను యూహపట్టి కల్పన. పరమ ప్రత్యక్షమైన విషయము-జీవులున్నారు, దుఃఖమనుభవించుచున్నారు. ఈ దుఃఖ నివాసమే నిర్వాణము. అన్యమైనది మిథ్యాకల్పనము. వర్ణాశ్రమములు కితకల్పిత వ్యూహాతంతులు. అని భదంతాచార్యుడుపన్యసించి తాను కనులుమూసికొని ధ్యానమగ్నుడయ్యెను. వీరపురుషదత్తునకు తన యొడిలిలోని నెత్తురెల్లను పొంగులయ్యెను. అతడిట్లనెను 'ప్రభూ ప్రభూ బుద్ధదేవుని మాటలు వినితక్షశిలాపతి ఎట్లు కరగెనో నేనట్లు కరగితిని. నేను నేటినుండి బుద్ధదేవుని భక్తుడను. నీవు శిష్యుడను.

పురిటి పదియవనాడు మహారాజు ఊరికెంట పసపు కుంకుములు పంచిపెట్టనీయలేదు. మాశరీదేవి బాలికకు శాంతిశ్రీ యని నామకరణము చేయవలెనని కబురంపెను. రాజు మాటాడలేదు. పట్టమహిషి భారసాల చేసికొనవలెనని కబురంపెను. రాజు మాటాడలేదు పట్టమహిషి కూతునకు తన తల్లిపేరు వాసిష్ఠియని పెట్టవలయు ననుకొనెను. మహారాజునకు తెలియజేసెను. రాజు మాటాడలేదు. మహారాజు పేనయత్త శాంతిశ్రీదేవి ఇంటికి పోయెను బాలిక కేమిపేరుపెట్టవలయునని యడిగెను. శాంతిశ్రీ యిట్లనెను. 'నాయనా! నీవు భదంతాచార్యుని శిష్యుడవైతివట కదా? రాజు: ఐతిని. కాని ఇంకను నది రహస్యముగానే యుండెను శాంతి: రహస్యము రహస్యముగా నుంతునా? బహిర్గతము చేతువా? రాజు: చేయవలయునన్న ప్రయత్నము నాదెస నెందులకు? దాని యంతట నదియే బహిర్గతమగును శాంతి: ఒక్క విషయము విచారించితివా? నీ బావమరది స్కంధ విశాఖ నాయకుడు తీవ్రబ్రాహ్మణ పక్షపాతి. అతడు మహాసేనాధిపతి. నీ తోడబుట్టువు ఆడవి శాంతిశ్రీ పర్వతనగరాధ్యక్షురాలు. ఆవిషయము మగని యంత తీవ్రవాదిని. మహాపరాక్రమ వంతుడగు శాంతిమూలునిలో నున్న తీవ్రత యామెయందును కలదు. నీవు బౌద్ధమతము వైపునకు లాగినచో వారు బ్రాహ్మణమతము వైపునకు లాగుదురు. రాజు: ధనకదేశము లెన్నట? ధాన్యకటకము కాదు. ధాన్యకటకమునందు శాతవాహనుల సంతానము సామంతులై యున్నారు. స్కంధ విశాఖ నాయనకు శాంతిమూలు లిచ్చిన యధికారము అచ్చముగా నేను రాజునే కాను. అతనికి సైన్యములో నన్నంత పట్టుకుగాకి నాకు నుకలేదు. శాంతి: నీ కుమార్తె కేమని పేరు పెట్టవలెనను కొంటివి? రాజు: అదియే కదా నిన్నడగవలయునని వచ్చినది. శాంతి: భదంతాచార్యులవారి నడుగుము. ఇది యీయనకు గురుదక్షిణగా నుండును. రాజు: గురుదక్షిణ ఇదికాదు. దీనితో మర్యాద నడపెద. శాంతి: కూతునకు కొడబలి అని కొడబలి యన్న నామము ఒకబౌద్ధభిక్షుకు రాలిది. పూర్వము నాగార్జునుడు ఇచ్చట తపస్సుచేసినప్పుడు ఆమె యాచార్యునకు సేవచేయుచుండెడిది ఒకనాడాచార్యుడు కృష్ణాస్నానమునకు పోయెను. అప్పుడు ఆ కొండమీది కృష్ణుమలందెల్ల వానరములుండెడివట. ఒకవేలకొడు వానరము లన్నింటిని వలలువేసి పట్టుకొని చంపసాగెను. అందొక పెద్దవానరము యూవలలన్నింటిని తెగకొరికెను. నాగార్జునుడా వానరమును చూచి అది బోధిసత్త్వుని మరియొక యవతారమని నిశ్చయించెనట. ఆవేలకొడు ఆవానరమీద పగబూని దానిని వధించుటకు నిశ్చయించుకొనెనట. ఆవానరమొక మహావృక్షముమీద తానొక ఇల్లు కట్టుకొని నివసించుచుండెనట. అర్ధరాత్రమున ఎప్పుడో ఒకరెండు మూడు గడియలు మాత్రమే యా వానరమా వెట్టుమీద నుండెడిది. ఆసమయము కమ్మగానుట గుర్తుటమర్యాకిది. చిరకాలా పేరుకా డా సమయముపోల్చి యొకరాత్రిచేత దానిని వధించుటకు నిశ్చయించి మాటుపెట్టుకొని కూర్చుండెను. కొడబలికీ సంగతి తెలిసెను. ఆమె తానా నూర్కటముతో చెలిమి కలిసి యుండెడిదట. ఆ రాత్రి కొడబలి మర్కటమును నురియొక స్థానమునకు పంపించెనట కొడబలి ఎగుకు పడిచుచున్నదో యా మర్కటమునకు తెలియదు. ఆ మర్కటమును పంపించిన తరువాత కొడబలి తానా మర్కటముపలె వేషము వేసికొని యా వృక్షము మీద నా మర్కటము వనకరించుచు కూర్చుండెను. ఆ వేలకొడప్పు డా యామెసే మర్కటమునకొని బాణముతో కొట్టెనం పేరు. నాటి నుండియు కొడబలి ఈ క్షేత్ర పాలకురాలుగా నాయెను. ఈ కథ గొల్లవందరకు తెలియును. పూర్వము బోధిసత్త్వుడు తానొక జన్మలో మహాకపి యయ్యెను. ఈ కపియు నా బోధిసత్త్వుడే యని కొడబలియు బోధిసత్త్వుని యవతారమనియు మేమందరము విశ్వసింతుము. మహాకపి జాతకమునందు ఏ బోధిసత్త్వుని వర్ణనమున్నదో, ఆ బోధిసత్త్వుని యంశ మిచట నున్నదని ఆంధ్రబౌద్ధులు చెప్పుదురు. నీవు నీ కూతునకు కొడబలి యని నామకరణము చేయుము. రాజు: ఆ మహాకపి జాతకములోని కథ నాకు చెప్పుము. శాంతి: గంగాతీరమున నొక వానర యూథమున కొక మర్కటరాజు యూథపతియై యుండెను. బ్రహ్మదత్తుడను కాశీరాజు వానినన్నింటినీ ఒకసారి రక్షించెను. ఈ వానరము లన్నియు నొక రసాల వృక్షము నాశ్రయించి యుండెను. ఆ రసాలము పలుగ పొరిన పండ్లచే విరుగబడియుండెను. ఆ రాజు ఆ క్రోతులను పారదోలి యా ఫలముల హరింపవలయునని యా వృక్షమును పైనికులచేత కదలింపించి గగ్గోలుచేసెను. ఆ కోతులను చంపుటకుకూడ నాజ్ఞయిచ్చెను. కాని యూథపతియైన మర్కటరాజు బోధిసత్త్వుడు. ఈ బోధిసత్త్వుడు తన శరీరము నొక వంతెనగాచేసి యచటి వానరములన్నింటిని గంగ యద్దరికి దాటించెను. దేవదత్తుడుకూడ యా మూకలో నొక క్రోతిగానుండెను. ఆ దేవదత్తుడు బోధిసత్త్వునితో పగపూని వంతెనగా కట్టియున్న బోధిసత్త్వుని వీపుమీద దూకి యతని గాయపరచి బాధించెను. కాశీరాజదిచూచి యూథపతి దయాగుణమునకు మెచ్చుకొని వానరములను రక్షించెను. చనిపోవుచున్న బోధిసత్త్వుడు ఆ రాజునకు రాజధర్మములను గూర్చి బోధచేసి చనిపోయెను. ఇది మహాకపి జాతక కథ. ఆబోధిసత్త్వుడే కొడబలిని పాలించుటకుగాను కృష్ణాతీరమున మరల జన్మించెను. ఆ బ్రహ్మదత్తుడే కొడబలిగా పుట్టెను. రాజు: బుద్ధదేవుడు దయామూర్తి అని వెడలిపోయెను.

మఱునాడు భదంతాచార్యుడు వచ్చెను. రాజు భదంతాచార్యునిచేత తన కూతునకు కొడబలి శ్రీయని నామకరణము చేయించెను. ఊరిలో నున్న పన్నెండుగురు బౌద్ధ భిక్షుకులకు కానిగడ్డలిచ్చెను. ఆహారపదార్థము లిచ్చెను. ఇచ్చి రాబట్లుచెప్పెను. 'ధర్మచక్రమునకు పన్నెండాకులు. వీరు పన్నిద్దరు. నేను దర్శచక్రము నాశ్రయించుచున్నా' నని. అడవి శాంతిశ్రీ యా సమయమున వచ్చుట నుండెను. ఆమె కన్నులు అగ్నిజ్వాలలవలె నుండెను. ఆమె ఇట్లనెను. 'నా తండ్రి శాంతిమూలుడు సుక్షత్రియుడు. ఇది బ్రాహ్మణదేశము. ఇది బ్రాహ్మణ రాజ్యము. నాతండ్రి కడుపున పుటినవా డిట్లు చేయడు.

వీరపురుషదత్తుని మొగమునందు కోపము కోపయుమనము రెండును కనుపించెను. అతడు సోదరితో నిట్లనెను. 'నేను నీతండ్రి గర్భమున జన్మించలేదు. నాతండ్రి ఎవరో నాకు తెలియదు. నేను బ్రాహ్మణ ద్వేషిని. క్షత్రియుడనుకాను. ఇది బ్రాహ్మణ రాజ్యము కాదు. ఆడవిశాంతిశ్రీ ఇట్లనెను. తండ్రి చనిపోవుచు నీతో చెప్పినమాటలు నేను విన్నాను. రాజు: నిజమే. విన్నావు. ఆయన చెప్పినదంతయు నిజము. నేను క్షత్రియుడనైనచో నాకీబౌద్ధమతావేశము కలుగదు. నేను బ్రాహ్మణుడనైయుండవలయును. అచ్చముగా బ్రాహ్మణుడనుకూడ నైయుండను. నేను క్షత్రియుడను కాను. కానని నీ భర్తకూడ చెప్పెనట కదా! శాంతి: యెవరితో చెప్పెను? రాజు: ఎవ్వరితోనో ఒకరితో చెప్పెను. అంత నడవి శాంతిశ్రీ కన్నీళ్ల పర్యంతమై గద్గదికతో నటనుండి బిరబిరనడచిపోయెను. పోయి మాశరీదేవి గృహమున కేగెను. మాశరీదేవి చనిపోయిన నాటి నుండియు నొక సౌధము మాశరీదేవి నాథముగా ప్రత్యేకింపబడియుండెను. ఆ సౌధములో మాశరీదేవి శిలాప్రతిమ యొకటును బంగారముతో చేసిన చిన్న ప్రతిమ యొకటును నిత్యమును ఆడవిశాంతిశ్రీ చే పూజనందుచుండెను. ఆమె ఆచిన్న ప్రతిమను తన చేతిలోనికి తీసికొని తల్లితో నిట్లనెను, 'అమ్మా మహారాజు తాను క్షత్రియుడు కాడట. శాంతిమూల మహారాజు కడుపున పుట్టలేదట. తాను క్షత్రియుడు కాడట. ఇది బ్రాహ్మణ రాజ్యము కాదట. తాను బ్రాహ్మణమతమును పాలింపడట' అనెను. మాశరీదేవి మరుమాటలేక కనలందులై స్వంతెమ్మకొన్నట్లుండెను. తల్లిని చేతపుచ్చుకొని కూతురు మేనత్తయైన శాంతిశ్రీదేవి యింటికిపోయెను. మాశరీదేవి యాడుబిడ్డతో చెప్పవట్లిట్లనెను, 'నదినా మహారాజు తాను క్షత్రియుడు కాడట శాంతిమూల మహారాజు కడుపున తాను పుట్టలేదట: ఇది బ్రాహ్మణరాజ్యము కాదట. తాను బ్రాహ్మణమతమును పాలింపడట' అనెను. ఆడబిడ్డ మొగమున కత్తివేసిన నెత్తురు చుక్కలేదు. ఆమె యాహేమ ప్రతిమ వంక నట్లే నిదానించిచూచి 'నదినా నాతోనేల చెప్పవచ్చితివి. నాకు తెలిసినది నీకును తెలియును. అతడు శాంతిమూలుని కొడుకగునో కాదో నీకు తెలియకుండ నాకు తెలియునా? నీకు కొడుకుపుట్టెనంతో ప్రేమమెలా నాకు వీరపురుషదత్తుని యందంతో యభిమానము. నేను బౌద్ధమతస్థురాలను. ఈ సంగతి శాంతిమూల మహారాజునకు తెలియును. నన్నిస్సడు నిందించి ఏమిస్థలము' అని లోనికిపోయెను.

మరికొన్ని రికార్డులు

పి. సూరిబాబు &
శ్రీమతి బి. రాజరత్నం "హెచ్. ఎం. వి."
N. 18742 { నందకిశోర / రామనామభజన } ద్వైత గీతము గ్రామఫోన్ వ్యాపారులందరియొద్దదొరకును.

విద్వాన్ మర్ల సూర్యనారాయణ
N. 18743 { ఎందుంటిరెడలితివో / 2 భాగములు } పర్చారు

"హెచ్. ఎం. వి." సూదుల క్రొత్త ధరలు
'హైఫిడెలిటి' సూదులు 10 గల పాకెట్ 1-కి వెల రూ. 1-8-0
'స్టీల్' సూదులు 200 గల పెట్టె 1-కి వెల రూ. 1-8-0

శ్రేష్టమైన సంగీతానికి
"హిస్ మాస్టర్స్ వాయ్స్"

NEELAMBAR KESHABLAL RASIKLAL BISHAYEE & Co.

నీలాంబర్ కేశవలాల్
రసిక్‌లాల్ బిషాయి అండ్ కో.,
225, హారిసన్ రోడ్, కలకత్తా.
సిల్కు ప్రింటు చీరలు, జాకెటుగుడ్డలు, నార్మడి బట్టలు, బాదామి రుమాళ్లు, ఓణీలు వగైరాలకు మాన్యుఫాక్చరర్లు.
మద్రాసుబ్రాంచి: రాజేంద్రలాల్ బిషాయి,
నెం. 8, గోడౌన్ వీధి, జి. టి., మదరాసు.
225, Harrison Rd. Calcutta.
Branch:- RAJENDRALAL BISHAYEE
8, Godown Sreet, Madras.

మితవ్యయమునకు శత్రువులు



మోదేవాడు (చాకలి)

బట్టలను రాతిపై మోది ఉతుకుట నిస్సందేహముగా శరీరమునకు మంచి పరిశ్రమయే కావచ్చును గాని దుస్తులను పాడుచేయనేల? నేటి యార్థిక పరిస్థితులను బట్టి గమనింపగలసిన ముఖ్య విషయము మితవ్యయము గనుక మీ బట్టలు చిరకాలము మన్నవలసియున్నది. గనుక మీరు దినము బట్టలుతుకుతున్నప్పుడు ఈ ప్రక్కనుదాహరించిన చిన్న సలహాలను అనుసరింపుము.

501

బట్టలసబ్బులు

టాంలో సేల్స్ డిపార్టుమెంటు, మద్రాసు. - సికిందరాబాదు.
ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లి.

సిరా పెలికన్ వలియు బేగురు



కాలిసీసాలు, వాసన ద్రవ్యములు, కాగితములను అమ్మబడును.

బర్మా నండి వైనికులు

మదరాసు, జులయి 29: సుమారు నాలుగైదువందలమంది భారతీయ సైనికులు బర్మా యుద్ధరంగంలో పనిచేసినవారు సెలవుపై మదరాసునకు గురువారం రాత్రి వచ్చిరి. ఇబ్బందులేమీ కనుండుటకు, వారి దినువ ఉద్యోగులును, ఇండియను హాస్పిటాలిటీ కమిటీవారును వారిని సెంట్రలస్టేషను వద్ద కలుసుకొని అల్పాహారములొసంగి, వారివారి స్వగ్రామాలకు పంపివేసిరి. ఇటువంటి సైనికులు యింకను మదరాసునకు రానున్నారు.

మీ గుండెలోగల సైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ నవసరము లేదు. మీ పడక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రతిదినము మీ రివరులో నుండి రెండు సింధుల సైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించు చుండవలెను ఈ సైత్యరసము భారముగా ప్రవహింపవలెనుగదా. మీరు తిన్న ఆహారము జీర్ణము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును. అందువల్ల విరేచన బద్ధక మేర్పడును. దీనివలన అంతయు విషమయమై నీరసము నిస్తత్వ మేర్పడి ప్రపంచము దుర్భరముగా దోచును.

బేదిమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు కదిలినంద మాత్రమున అస్వస్థత తొలగిపోదు ఈ రెండు సింధుల సైత్యరసము లిపమికో నుండి ప్రేగులలోనికి ధారాళముగ ప్రవహించుటకు కార్టర్సు మాత్రలు ఉపకరించును అందువల్ల మీకు మంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి నెమ్మదిగా పనిచేయును అయినను సైత్యరసప్రసారమునకు అద్భుతముగా పని చేయును. యెడవు ప్యాకేజి మీద కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుడు ఇతర నుండులను వాడివద్దు

CARTER 37

"లివరైన్"
పిల్లల కడుపులో బల్లప్రాయిక

నిర్విచారుడు నిర్భయుడు...

నన అకాశ యోధుడు. ఒక భారతపుత్రుడు, స్వగృహమును స్వదేశమును జపానువారి బారినుండి రక్షించుచున్నాడు. ఆతనికి కేజేలు, ఆతనిని భారత విమానదళమున పైలటుగా చేరనిచ్చిన మాన్యులగు ఆతని తలిదండ్రులకు కేజేలు. ఈ యుద్ధము ముగిసినపుడు భా. వి. ద. పైలట్లకు చాలా పని లుండును. భవిష్యత్తున పెక్కు అవకాశములు భా. వి. ద. న సేవజేయ నేర్చినవారికి కెందును. భా. వి. ద. మీకు నేడు రక్షణ నిచ్చును, రేపు విజయమును నిచ్చును.

17½ మొదలు 28 సం॥ల లోపు వయస్సు గల అభ్యర్థులు ఐ. ఎ. ఎఫ్. లో ఆఫీసర్ కాడెట్సుగా చేరుదురు. వారికి నెలజీతము రు 5-4 లున్ను వివాహితులైనచో నెలకు రు 55/- లున్ను ఇవ్వబడును. నివాసవసతి, భోజనము దంతచికిత్స, వైద్యచికిత్స ఉచితము. విమానమును నడుపుటలో యెలిమెంటరీ ట్రెయినింగు జయప్రదముగా పూర్తి చేసినవారు నెలకు రు 405/-ల జీతముమీద ప్రొబేషన్ కమీషన్డు ఆఫీసరుగా నియమింపబడుదురు. ఆ ప్రొబేషనరీ కాలము నైనతరువాత, నెలకు రు 490/-ల జీతముమీద పైలట్ ఆఫీసరుగా నియమింపబడుదురు. ఆ రు నెలలు తృప్తికరముగా పనిచేసిన తరువాత, నెలకు రు 580/-ల జీతముమీద స్క్వాడ్రన్ ఆఫీసరుగా నియమింపబడుదురు. తరువాత ప్రమోషను, తన శక్తి సామర్థ్యములమీదను, యెస్టాబ్లిషుమెంటులో ఖాళీలు వచ్చినదాని మీదను ఆధారపడి యుండును. వివాహితులకు హెచ్చు జీతము యివ్వబడును.

I. A. F. Z 2290 దరఖాస్తుఫారము యేరిక్రూటింగు ఆఫీసులో నైనా, జనరల్ పోస్టాఫీసు, పోలీసు కమీషనరు, ప్రావిన్షియల్ సెలెక్షన్ బోర్డు శెక్రటరికి, లోకల్ డిస్ట్రిక్టు మేజిస్ట్రేటుగారి నైనా దొరకును.

ఐ. ఎ. ఎఫ్. లో చేరి విమానము నందు పని చేయుడు.

Fly with the I.A.F
932.

మద్రాసు: శెక్రటరి. ప్రావిన్షియల్ బోర్డు, నెసెట్ హౌస్, చేపాక్. ట్రిప్లికేన్, మద్రాస్.

అలగప్ప చెట్టిగారికి డాక్టరు డిగ్రీ

మదరాసు విశ్వవిద్యాలయం ప్రత్యేక పట్టప్రదానోత్సవం

మదరాసు, జూలై 29: శాస్త్ర కళాశాల స్థాపించుటకు రూ 5 లక్షలు దానంచేసిన డా॥ ఆర్. ఎం. అలగప్పచెట్టిగారికి మదరాసు విశ్వవిద్యాలయంవారు ప్రత్యేక పట్టప్రదానోత్సవంచేసి డాక్టరు ఆఫ్ లా సు బిరుదు నొసంగిరి. చెట్టిగారు అదివరకు రూ 8 లక్షలు యిచ్చిరి. నిన్నటిసభలో మరో రెండులక్షలు యిస్తామని ప్రకటించిరి. గవర్నరుగారి అధ్యక్షతను పట్టప్రదానోత్సవం జరిగింది. విశ్వవిద్యాలయపు ప్రముఖులు పెక్కండ్రు సభకు వచ్చిరి. ఉపాధ్యక్షులు డా॥ ఎ. లక్ష్మణస్వామి మొదలియారు, డా॥ అలగప్పచెట్టిగారిని ప్రశంసించుచు వారికి బిరుదు నిచ్చుటకు సెనేటుసభవారు సిండికేటు సభవారు ఏకగ్రీవంగా తీర్మానించిరని చెప్పిరి.

గవర్నరుగారు చెట్టిగారిని అభినందించుచు ఇట్టి దాతకర్ణుడు మనమధ్యనుండి విద్యాభివృద్ధికి తోడ్పడుచున్నందుకు మనమంతా ఎంతో అదృష్టవంతులు మనిరి. 9 నెలల్లో రెండోసారి వారిని స్వయంగా గౌరవించుటకెంతో సంతోషమగుచున్నదనిరి.

16 లక్షల కాలేజి

పట్టప్రదానోత్సవం బాంక్వెటింగు హాలులో జరిగిన పెంటనే అచటనే అలగప్ప చెట్టిగారి రు 16 లదానంతో ప్రారంభించిన "అలగప్పచెట్టి టెక్నాలజీ కాలేజి" ప్రారంభోత్సవము జరిగెను.

గవర్నరుగారిని ప్రారంభోత్సవం జరుపగోరుచు, డా॥ లక్ష్మణస్వామిముదల్యారుగారు కాలేజిగూర్చి క్లుప్తంగా తెలిపిరి. 1944-45 నుండే టెక్నాలజీకోర్సు, ప్రస్తుతం గిండీ కాలేజీలో ప్రారంభించ నిశ్చయించి 25 విద్యార్థులను మాత్రం చేర్చుకొనిరి. ప్రభుత్వంవారు రూ 7 లక్షలు 85,000 గ్రాంటుయిచ్చిరి. విశ్వవిద్యాలయం నిధినుండి 4 లక్షలు ఒసంగబడెను. ఇదిగాక పాలీనా రూ 50,000 ఒసంగబడును. భారతీయ పరిశ్రమలకు సంబంధించిన వివిధ సమస్యలగూర్చి శాస్త్రపరిశోధన చేయుటకు యీకాలేజి తోడ్పడును. ప్రభుత్వంవారును, పెద్ద పరిశ్రమికులును యింతకు తోడ్పడవలెనని కోరుచు, విశ్వవిద్యాలయం తరపున డా॥ అలగప్పచెట్టిగారికి కృతజ్ఞత తెలిపిరి.

తుంగభద్ర ప్రాజక్టువంటిదే

గవర్నరుగారు ఉపన్యసించుచు, యీ కాలేజి గూర్చి 11 సం॥ల నుండి తలపెట్టగా యిపుడు ఫలించిందని ఉపాధ్యక్షులు చెప్పిరనియు, యిటువంటి కాలాలలో 11 సం॥లు ఒక పెద్ద అలస్యంకాదనియు, అంతకన్న యెక్కువకాలం అలస్యమయిన తుంగభద్ర ప్రాజక్టుకూడ యీ సెలలోనే నిర్ణయమయినది. కావున, మదరాసు జస్టిస్ పార్టీ అభివృద్ధికి తోడ్పడు యీ రెండు రాలయిలో నెరవేరినందున ఈ సెల చాల శుభసూచకం గా రాష్ట్రవాసులు జ్ఞాపకముంచుకోగలరనియు చెప్పిరి.

ఉద్యోగుల మార్పు

డా॥ కె. ఆర్. వెంకోబరావుగారు, బళ్లారిజిల్లా ఆరోగ్యశాఖాధికారి ఆగ 1 తేది నుండి 2 నెలలు సెలవొసంగబడిరి.

మ అబ్దుల్ కాదరు ఉల్వీసాహేబుగారు, డిస్ట్రికటెక్టరు 6 వారాలు సెలవొసంగబడిరి.

పెన్సిలియను మదు

మదరాసుకి సెప్టెంబరులోగా వచ్చును

మదరాసు, జూలై 29: ఇండియా ప్రభుత్వంవారు అమెరికానుండి తెప్పించుచున్న పెన్సిలియను అను డోషధము 25000 లక్షల యూనిటులలో కొంతిభాగం మదరాసునకుగూడ రాగలదని తెలియుచున్నది. సెప్టెంబరు మాసాంతంలో యీ మందు మదరాసు ఆస్పత్రులలో ఉపయోగింపబడగలదు

ప్రస్తుతం యిది ఇండియాలో కూడ తయారగుచున్నది. ఇకముందు యెక్కువగ తయారుచేయుటకు తగు ప్రయత్నములు జరుగుచున్నవి.

వస్త్రాల ఉత్పత్తి కంట్రోలు

బొంబాయిలోనున్న టెక్స్టయిలు కంట్రోలు మిల్లులందు వుత్పత్తిగూడ కంట్రోలు చేయదలచిరని తెలియుచున్నది. అవసరాలనుబట్టి నిర్ణీతరకాలనే మిల్లులు నేయునట్లుచేసి వాటికి ధరలు నిర్ణయించి సరఫరా ఏర్పాటులుచేసి ప్రజల బాధలి తీర్చవలని వారి యుద్దేశము, ఈ పద్ధతి కొన్ని ప్రాంతాలలో మాత్రం ముందుగ అమలుజరిపి తరువాత జనసాంద్రతగానుండే యితర ప్రాంతాలలో అమలు జరిపెదరని తెలియుచున్నది.

మదరాసు నీటిసరఫరా

మదరాస్ కార్పొరేషనువారి కొళాయిలకు సంబంధించిన కీళ్ళపనులోని సెం 1 టంకు మెయిను మరమ్మత్తు జులయి 30 తేదీ 9 గంటలనుండి జరుగును. కనుక తొండియార్పేట, జార్జిటవున్, పెద్దేరి, పెరంబూరు, చింతాద్రిపేట, ట్రిప్లికేనులందు నీటి సప్లయి ఉదయం పూట కొంత తగ్గును. తక్కగినయిన రాత్రింపగళ్లు నీరు కొళాయిలలో నుండును. కావున యిండ్లలో నిలవచేసి యుంచుకోవలసినదిగా కమిషనరుగారు సలహాచేయుచున్నారు. వారం రోజులు యీ యిబ్బంది యుండును.

రాజమండ్రి కలపవర్తకుల రాయబారం ఫలితం

చెన్నపట్నం, జూలై 26: అసిస్టెంట్ యుటిలైజేషన్ ఆఫీసరుగారు రాజమండ్రి వెళ్ళి పరిస్థితిని పరిశీలించి దానిపై చేయగలిగిన దేదైనా వుంటే చేయబడునని రాజమండ్రి కలపవర్తకుల రాయబారానికి సమాధానమిచ్చినట్లు తెలుస్తున్నది.

ఆయన రాజమండ్రి వెళ్ళినారనికూడా తెలియవచ్చింది.

అధికలాభం పొందినందుకు జరిమానా

మదరాసు, జూలై 29: నైనాబజారు రోడులో రామకృష్ణదాస్ లాలా అండ్ సన్సు యజమాని రామగోపాల్ అను వతనికి యీదినం రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు శ్రీ జి వెంకటేశ్వరన్ గారు అక్రమ నిలవలు అధికలాభాల ఆర్డినెన్సు క్రింద రూ 300 జరిమానా లేదా 2 మాసాల శిక్ష విధించిరి. డజను 1-కి రూ 7-6-9 అసలు ఖరీదుగల చీట్ల పాకీలను గత మార్చిలో సివిలు సప్లయి ఇన్ స్పెక్టరుకు మద్దాయి రూ 15 చొలకు అగు పాకీలను అమ్మినాడని అతనిపై నేరమారోపింపబడెను. మద్దాయిని అపరాధిగా నిర్ణయించి మేజిస్ట్రేటు పైరీతిని జరిమానా విధించెను.

అలమూరు, మండపేట ఫిర్కాల చేనేత పారిశ్రామిక మహాసభ

పల్లలో అలమూరు, మండపేట ఫిర్కాల చేనేత పారిశ్రామిక మహాసభ ఈ 20 వ జరిగింది. సుమారు 1000 మంది పారిశ్రామికులు పలుతావులనుండివచ్చారు. శ్రీ బల్లా రామన్నగారు అధ్యక్షత వహించారు. చేనేత పనివారికి జరుగుతున్న అనేక కష్టనష్టాలను, తగువారణోపాయాలను చర్చించారు.

శ్రీ మాదెం పట్టాభ్యయ్యగారు సభను ప్రారంభిస్తూ యిట్లా చెప్పారు. "కంట్రోలు విధానం సరిగ్గా సాగవలెనంటే ప్రజాసహకారాన్ని ప్రభుత్వం తీసుకోవాలి. నూలు సరఫరా సేదు స్తంభించిపోయింది. ఎచ్చటా నూలు దొరకడం లేదు. రు 20-0-6 కంట్రోలు ధరగల నె 40 రు నూలు రు 35 ల వరకు అమ్ముతూంది. ఈ బ్లాక్ మార్కెట్టు దుర్గుణం మిల్లుడీలీవరీనుండి చిన్న నూలు వర్తకుని వరకూ వుంది. మొన్నటివరకు అధికలాభాలకలవాటుపడ్డ వర్తకులు సేదు ప్రభుత్వకంట్రోలు ఆర్డరును ధిక్కరించడంలో ఆశ్చర్యంలేదు ఇందుకు ఒక్కటే దారి, మనకు నూలు సక్రమంగా అందవలెనని నూలును అవర్తకుల చేతులనుండి తిప్పించాలి. చేనేత పారిశ్రామిక సహకార సంఘాల ద్వారా సరఫరా యేయించాలి మిల్లులను ప్రభుత్వమే కమాండీర్ చేయాలి. నూలు ఉత్పత్తి కుంటుపడకుండా, అధికంగా నూలును ఉత్పత్తిచేయడానికి, చేనేత కార్మికులకు అందచేయడానికి యిదొక్కటేమార్గం. బట్టర్, నూలుకు సంబంధించిన ప్రతికమిటీలోను యొక్కవమంది చేనేత ప్రతినిధులను తీసుకోవాలి."

తరువాత శ్రీడి. ధర్మారావుగారు నేటి ప్రపంచస్థితి, అందు చేనేత పారిశ్రామికుల పాత్రగురించి డిస్కోర్సు నన్యాసము గావించారు. వర్తకులు యెన్నెన్ని విధాలుగా మోసం చేసేది, యేయే విధంగా అమాయకులైన చేనేత పారిశ్రామికులను ధ్వంసపరచేది, ప్రభుత్వకంట్రోలు విధానమును వర్తకులు యెట్లా భగ్నపరుస్తున్నది అందుకు ప్రభుత్వం ప్రజలు యెట్టి చర్యలు తీసుకోవాలో మొదలైన విషయాలను చక్కగా, తేటతెల్లముగా ఉపన్యసించారు.

నూలు సరఫరాలో వలంటీర్ల అవస్యకతను గురించి శ్రీ ఐ. బి. రామకృష్ణరావుగారు మాట్లాడినారు.

గొల్లప్రోలులో సభ

గొల్లప్రోలు, జూలై 20: గొల్లప్రోలుచేనేత కార్మిక సంఘ ఆధ్వర్యాన 20 తే ప్రభాత ఫేరీలు దళప్రచారం జరిగింది. సాయంత్రం 3 గం పట్టణమంతా బారులు తీర్చి 110 మంది కార్మికులతో ఊరేగింపు జరిగినది. 5 గం శ్రీ డాక్టర్ యిందన నారాయణమూర్తిగారి అధ్యక్షతన సమావేశం జరిగెను. చేనేతరక్షణ యాత్రనుగూర్చి కార్మికరక్షణసంఘాన్నుగూర్చి శ్రీ గోపి నారాయణగారు, భావన్నాచారిగారు మాట్లాడారు. శ్రీ తేలు రామస్వామి సెక్రటరీ రిపోర్టును సమర్పించిరి.

40, 20 నెంబర్ల నూలు పాహుకార్ల వద్ద సేవింగ్ శీట్లకు దొరకుటలేదు అందుచే చాలమంది కార్మికులు బాధపడుచున్నారు. ప్రభుత్వంవారు నూలు సేవింగ్ శీటుకు అమ్మే ఏర్పాట్లు చేయవలెను.

నూలు కో ఆపరేటివ్ స్టోర్సు పెట్టుటకు ఉచిత రీతిని సహాయంచేయుమని డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ కో ఆపరేటివ్ స్టోర్సు రాజమండ్రివారిని కోరడమైనది.

యుద్ధానంతరం చేనేత పునర్నిర్మాణ సంఘంలో చేనేత కార్మికుల ఏకైక సంస్థ చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామిక సంఘానికి ప్రాతినిధ్య మివ్వడం ప్రభుత్వంయొక్క కనీసధర్మం అని హెచ్చరించారు.

ఉప్పాడ చేనేత పనివారల దుర్భర స్థితులు

చుట్టుప్రక్కల నున్న యీతర గ్రామములలోను రమారమి 1000 చేనేత మగ్గములున్నవి. అనేక తరములనుండి యిచ్చటి పారిశ్రామికులందరు సన్నజరీబట్ట తయారు చేయుటకు అలవాటు పడినారు. ప్రస్తుత యుద్ధపరిస్థితులవలన నెం. 200, 150 రు నూలుకు బదులుగా నెం. 80, 100 రు నూలు మాత్రము దొరుకుచున్నది. కాని రెండు మూడు మాసములనుండి నూలు సప్లయి సరిగాలేదు. గత 20 దినములనుండి నూలుపరిస్థితి మిక్కిలి విషమించినది. బ్లాకుమార్కెట్టుకు హద్దులేదు. నెం. 80 రు నూలు బ్లాకుమార్కెట్టులో గవర్నమెంటు రేటుకు రెట్టింపుగా నున్నది. ప్రతి నేత ఆసామి నూలునిమిత్తమై కాకినాడవెళ్లి తేయే వారమునకో, యే అదృష్టవంతునికో ఒక్కపెట్టె దొరకడం బహు కష్టమగుచున్నది. ఏ ఒక్కవారం పనిలేకపోయినా యీ కుటుంబములలో కొటకపరిస్థితులు యేర్పడతవి. మా సంఘ సెక్రటరీ జూలై 1 వ తేదీని శ్రీ రాష్ట్రీయ యూరస్ కమిషనరువారిని ఘటనాసులో కలిసికొని వారితో యీపై విషయము లన్నియు మనవిచేసినారు. అందుపై యూరస్ కమిషనరువారు యికముందునుంచి ఉప్పాడ పంటెరుకు విడిగా నూలు సప్లయి కావించెదమనియు, ప్రస్తుతం బ్లాకుమార్కెట్టును అరికట్టుటకు రాజమండ్రిలో నున్న కో-ఆపరేటివ్ సేల్సు ఎంపోరియం వారి ద్వారా ఉప్పాడ పంటెరుకు నిమిత్తమై కొన్ని బేళ్లు పంపించి సప్లయి గావించెదమనియు వాగ్దానము గావించియున్నారు. కాని యింకనవరకును ఉప్పాడ పంటెరుకు నూలు సప్లయి జరుగు సూచన లేమియు కాన్పించుటలేదు. బ్లాకుమార్కెట్టు అంతకంతకును అధికమగుచున్నది. పరిస్థితులు యింకను విషమించకముందే శ్రీ గవర్నమెంటువారును, శ్రీ రాష్ట్రీయ యూరస్ కమిషనరువారును దృష్టిపెట్టి "లేవనింగు" పద్ధతిని, అవసరమైతే ప్రభుత్వోద్యోగుల సమక్షమున, నూలు సప్లయి గావించవలయునని ఉప్పాడ చేనేతవస్త్ర వ్యాపార సంఘంవారు కోరుచున్నారు.

నిర్బంధ ధాన్యసేకరణ

గుంటూరు జిల్లా రైతుల ఆందోళన

గుంటూరు, జూలై 27: గుంటూరుజిల్లా కో-ఆపరేటివు మార్కెటింగు ఫెడరేషను ప్రసిడెంటు జిల్లా ఫుడ్ కౌన్సిలు మెంబరు శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు గుంటూరు లయెల కిష్వీషను ఆఫీసర్ల ప్రవర్తనమనుగుంటి యీ క్రింది ప్రకటన చేస్తున్నారు.

తెనాలి తాలూకా పమని పల్లపాలెం కొల్లూరు వగైరా గ్రామములలో క్రిందటి వార్తలలో రిసెప్షను తహశీల్దారుగారు లోగడ రైతులనుండి కిష్వీషను చేసిన ధాన్యపుకొట్లు తెరచి రైసు మిల్లులకు పట్టు తోలి చానీ, పట్టబస్తా ఒకటికి కంట్రోలురేటుకంటె ఒక్కరూపాయి తగ్గించి పైకం రైతులకు మిల్లువారి చేత యిప్పించారని తెలియుచున్నది ఇందువల్ల జిల్లారైతులలో అసంతృప్తి కలవరం పైలుదేరింది.

ఈమనిరైతులు తమగ్రామములో యున్న మిల్లుద్వారా బియ్యము నిస్తామని చెప్పినప్పటికీ రైతులకు గుంటూరులో ఏ మిల్లుకు తమధాన్యము తోలవలెనో నోటీసుల ద్వారా తెలుపకనే తమకు తీరుబడి రోజున అకస్మాత్తుగా వచ్చి రైతుల అభిప్రాయం, అంగీకారం తెలుసుకోకుండానే కొట్లు తెరచి, ధాన్యం స్వాధీనం చేసుకొని రైతులు తిరస్కరించారన్న నెపముతో బస్తాఒక్కరూపాయి పెనాల్టీ విధించుటవలన రైతాంగాన్ని అపారనష్టమునకు గురిచేసినవారైనారు. రూపాయి పెనాల్టి వల్ల రైతుకుకల్గేనష్టము తీరిగి కంట్రోలు రేటుకు తక్కువరేటుకు బియ్యము బీదలకు సప్లయిచేయబడుచున్నదా, అంటే అదీ లేదు. రహస్యంగా, కంట్రోలురేటుకంటె హెచ్చుధరలకు బియ్యమును విక్రయించుచున్న మిల్లువారికే రైతులధాన్యాన్ని ఉద్యోగస్తులు యిప్పించుటకు తీవ్రముగా గర్హించాలి.

రైతుల బియ్యము సప్లయి

పడ్డకుబడుచు బియ్యమునే మార్కెటింగు ఫెడరేషనద్వారా యిస్తామన్న రైతులను ప్రత్యేకంగా హింసించుట సబబుగాదు. మన్యోధరుల అధికలాభాలు తమకే రావాలని రైతులు కోరుట తప్పా? రైతులు బియ్యమునిచ్చు అధికారం వివయమురు 14 వ తేదీ ప్రభుత్వప్రకటనలోని మాట్సు ఉద్యోగస్తులు దుర్వినియోగపరచుట జరుగుచున్నది బియ్యమునిచ్చు అధికారం రైతులనుండి పూర్తిగా తీసివేసబడలేదు. నోటీసులుయిచ్చిన 8 లేక వారంరోజులలో బియ్యమునే యిస్తామని రైతులుగాని వారితరపున మార్కెటింగు ఫెడరేషనుగాని కంట్రాక్టు యిచ్చేయెడల అట్టివారికి బియ్యమునిచ్చు అధికారం యిస్తటికి యున్నదనీ, అంగీకరించిన వల్లు బస్తా 1 కి కనీసము అర్థరూపాయి హెచ్చు లాభమువస్తుందని రైతులు గ్రహించాలి. బియ్యము నిచ్చు అధికారం సొంతంగా పోయినది. కాబట్టి పట్టు మిల్లులకు తోలవలసిందే యని మిల్లులవారు చేస్తున్న దుష్ప్రచారం సరిగాదు. రైతుసంఘాలు సహకారసంస్థలు యీసందర్భములో తగు జాగ్రత్తవహించి అధికారం దుర్వినియోగం చేస్తున్న కిష్వీషను ఆఫీసర్ల చర్యలు పైఅధికారులకు తెలపవలయును. అవసరంగా రైతులకు బెదరగొట్టి బాధించి మిల్లువార్లకు లాభాలు చేకూర్చుచున్న ఉద్యోగస్తులబారినుండి రైతులను రక్షించాలి

ప్రపంచశాంతి

గుంటూరు, జూలై 27: "శాంతి ఇకమీదట చిరస్థాయిగా యుండునట్లు స్థాపించబడవలెనన్న అన్నిదేశములవారూ మానవత్వముతో, సమాన గౌరవముతోకలసి ఒక ప్రణాళికను తయారుచేసి, అంతర్జాతీయ నియమములలో ప్రతిదేశము స్వాతంత్ర్య పద్ధతులమీద నడవవలయును. ఏదేశమునైనా బానిసత్వములోనుంచిన శాంతి యుండదు" అని డా॥ పర్ రామలింగారెడ్డిగారు నిన్న సాయంకాలం రోటరీక్లబ్ లో యుద్ధపరిస్థితులగురించి ప్రసంగించుచూ చెప్పిరి. అట్లాంటిక్ ప్రణాళికలోని తత్వమునే మిత్రరాజ్య నాయకులు అన్ని దేశములకూ వర్తింప చేయాలని కోరారు.

పుష్టిగల ఆహారం అమరినా లేకున్నా,
మిమ్ము బలాఢ్యులనుగా చేసే
అమృత
పర్ధా అమరుతుంది
అమృత పుష్టినిచ్చే బలవర్ధకౌషధము
* కేసరి కుటీరం లిమిటెడ్, మదరాసు *

నాగరకమైన సరకులు
BRINDA PRODUCTS BIRUNDA MADURA
ప్రస్తుతపు పరిస్థితులనను సరించి తగ్గించిన ధరలు
అందమైన రెడిమేడ్ దుస్తులు
భారిగా మావద్ద దొరుకును
వివరములకు: బృందా రెడీ మేడ్ మాన్యుఫాక్చరింగ్ కంపెని, 15 టవున్ హాల్ రోడ్, మధుర.
గుంటూరు, కృష్ణాజిల్లా అమ్మకము ఏజంట్లు: ప్రకాష్ పిక్చర్సు, గాంధివగర్, బెజవాడ.
N B:—ఏజంట్లు లేని వూళ్లలో అమ్మకము ఏజంట్లు కావలెను.

ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
స్థాపితము మదరీపట్టణము
1943 లో వ్యాపారము . . 54¼ లక్షలు
అమలులోనున్న వ్యాపారము 2¼ కోట్లు
ఆస్తులు . . . . . 55 లక్షలు
ఎక్సెస్ రేషియో (రెన్యూయల్) 12%
తక్కువ ప్రిమియములకు, సత్వరము క్లెయిములు చెల్లించుటకు, లాభదాయకమైన ఏర్పాట్లకు, దారిదేశము సందంతటను ప్రసిద్ధిచెందిన భీమా కంపెనీ.
ముఖ్యమైన బ్రాంచీలు:
ఆంధ్ర ఇన్సూరెన్స్ బిల్డింగ్, తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు.
బ్రాంచీలు:
కలకత్తా, నాగపూర్, ఎర్నాకులము, అనంతపురం, బరంపురం.
ఇంకా వివరములు, పరిచయ కార్డు కేసమంతంలోనూ గలవు.
వివరములకు: బ్రాంచి మేనేజరు,
ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,
తంబుచెట్టి వీధి, మదరాసు.

బియ్యం, పిండి మిల్లు యజమానులకు!
యెమెరీ వాడుకదారులందరికి
"అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ
"అలిరాక్సు" నరిదైన యెమెరీ
తయారుచేయువారు:—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O.
ఇది మొదటి తరగతి యిండియన్ ప్రొడక్టు. విదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఉత్తమతరగతి యెమెరీలంటె శ్రేష్ఠమయినదిగా కాకున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇతర యిమిటేషన్ యెమెరీలన్నను మిక్కిలి మేలైనది.
"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు నప్లయి డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. నదరు డిపార్టుమెంటుకును, ఇండియన్ రైల్వేలకును పైమూడిళ్ళవారికిని నప్లయి చేయబడుచున్నది ఇతర వివరములకు:
M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No. 42, MADRAS.

వేజీలు వస్తుగుణప్రకాశిక వెల
1168 5-0-0
ఆయుర్వేదధూమణ, వేటూరి వానుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెలుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అర్పింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసి

శతఘ్నీవికాదివిలేహ్యము & లోహాభ్రకసిందూరము
సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా బ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.
శ్రీ భుజంగరాయ వైద్యశాల,
తాళ్లరేవు, తూర్పుగోదావరి

ఇండియన్ "స్టార్" వజ్రములు (రిజిష్టర్డు)
ఇంకా ఇతర వజ్రములుగూడ దొరకును.

	నైజ		రేట్లు		
¼ అండ్ 1	నైజ	100 రాళ్లు	45	0	0
½ అండ్ ¾	..	100 ..	35	0	0
2½ అండ్ 3	..	100 ..	30	0	0
4 అండ్ 5	..	100 ..	25	0	0
6 అండ్ 7	..	100 ..	20	0	0
8-9 అండ్ 10	..	100 ..	18	0	0
11 to 20	..	100 ..	17	0	0

ఒకరాండిలు ఆర్డరుచేసి సమ్మతం చిక్కించుకొనుడు
వివరములకు:— యస్. జె. సుబ్రమణ్యశెట్టి,
మదరాసు, నగలువ్యాపారి, పెద్దబజారు, తిరుచినాపల్లి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.

మధుమేహము
అతిమూత్రము
మూత్రపుచురుకు, మంట, శుక్లనష్టము, పొడిదగ్గు, రక్తహీనత మొదలగు మేహవ్యాధులను నిర్మూలించుటకు
మా శతపుర కృష్ణాభ్రక భస్మం
శ్రేష్ఠమని కొనియాడబడుచున్నది. గర్భిణులుకూడ వాడవచ్చును. అనుపానము, పథ్యము మందుతో తెలుపబడును. 20 దినములకు 1 తులం రూ. 4/-.
చరకాశ్రమము, 92 పట్నంబజారు : : గుంటూరు.

దగ్గు జలుబుల దాడికి రక్షణరంగము
"టుసోపిల్"
బిడ్డతల్లులు!
జలుబుబిళ్ల మీ బిడ్డల ఆరోగ్యము, బలము కెదనీయకుడు. ఆరోగ్యమను నిశ్చైన నమ్మకముగా యెక్కటకు
టుసోపిల్ వాడుడు
ఓపిల్స్ ఆదర్శమైన దగ్గు నివారిణి.
THE ORIENTAL PHARMACEUTICAL INDUSTRIES, LTD.
FACTORY:- MAHIM, CITY OFFICE:- 45/47, APOLLO ST, FORT, BOMBAY
MANAGING AGENTS:- VASANTLAL & KANTILAL & CO. LTD.
కొనుగు అందరిదగ్గరనూ, నిలువచేయుటకు దొరుకును.
మద్రాసు ఏజంట్లు: విజయ కార్పొరేషన్. 117. ఆర్మీనియన్ వీధి, మద్రాసు.
మైసూరు, కూర్గు ఏజంట్లు: బెంగుళూరు మెడికల్ హాల్, అవెన్యూరోడ్, బెంగుళూరుసిటీ.